దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 301 | ది. 29-1-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఆర్చరీ జ్యోతి సురేఖకు ఖేల్‌రత్న ఇవ్వాలి : ఏపీ హైకోర్టు

● విలువిద్య క్రీడాకారిణి జ్యోతిసురేఖకు ఖేల్‌రత్న ఇవ్వాలని ఏపీ హైకోర్టు ఆదేశం ● ఉత్తర్వుల కాపీని విడుదల చేసిన ధర్మాసనం






**అమరావతి,జనవరి 28 (వార్తాప్రభ) :** ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు మేజర్ ధ్యాన్? చంద్ ఖేల్?రత్న అవార్డును ప్రదానం చేయాలని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జ్యోతి సురేఖకు భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవం కల్పించాలని హైకోర్టు సూచించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన విజయాలు పరిగణలోకి తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని విషయాలు క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. తనకు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు విషయంలో అన్యాయం జరిగిందంటూ 2023లో హైకోర్టులో జ్యోతి సురేఖ రిట్ పిటిషన్ వేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు, ఉన్నం అఖిల్ చౌదరిలు వాదనలు వినిపించారు. కేంద్ర క్రీడలశాఖ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం 148.74 పాయింట్లు పొందారని ఆమె తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఖేల్‌రత్నకు ఎంపికైన ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి 58.5 పాయింట్లు పొందారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒకేసారి 3 బంగారు పతకాలు: పిటిషనర్ సాధించిన పాయింట్లను ఎంపిక కమిటీ (సెలక్షన్ కమిటీ) పరిగణనలోకి తీసుకోకపోవడం, సహేతుకమైన కారణం లేకుండా పిటిషనర్‌కు ఖేల్‌రత్న అవార్డును నిరాకరించడం ఎంపిక విధానానికి విరుద్ధమన్నారని వాదనలు వినిపించారు. పిటిషనర్ సాధించిన అవార్డులు, పాయింట్లను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో 8 మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ మెడల్స్ పొందిన వారిలో పిటిషనర్ దేశంలోనే రెండో క్రీడాకారిణి అని ధర్మాసనానికి తెలిపారు. ఏషియన్ గేమ్స్‌లో ఒకేసారి 3 బంగారు పతకాలు సాధించిన మొట్టమొదటి భారత క్రీడాకారిణికి అన్నారు. పిటిషనర్ కన్నా తక్కువ పాయింట్లు పొందిన వారిని ఖేల్ రత్న అవార్డు-2023కి ఎంపిక చేశారని న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవార్డుకు ఎంపిక చేసేందుకు క్రీడల్లో గెలుపొందిన పతకాలకు 80 శాతం వెయిటేజ్ పాయింట్లు ఇస్తారని అన్నారు. మిగిలిన 20 పాయింట్లు ఎంపిక కమిటీ విచక్షణ మేరకు ఇస్తుందని తెలిపారు. పతకాల ప్రకారం సురేఖకు 148.74శాతం పాయింట్లు వస్తాయని కానీ ఈ అవార్డుకు ఎంపికైన వేరే క్రీడాకారులు 58.5 పాయింట్లే పొందారని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సురేఖ అవేదనలో న్యాయం ఉందని భావించారు.

## ఏపీ సీఎం చంద్రబాబుపై కేసుల బదిలీ పిటిషన్ పై సుప్రీం తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ,జనవరి 28 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమోదైన సీఐడీ కేసులకు సంబంధించిన పిటిషన్ పై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. పిటిషనర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక్క మాట మాట్లాడినా సరే భారీ జరిమానా విధిస్తామని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం పిటిషనర్ తరఫు లాయర్ ను హెచ్చరించింది. ఇది పూర్తిగా తప్పుడు పిటిషన్ అని తోసిపుచ్చింది. చంద్రబాబుపై సీఐడీ నమోదు చేసిన కేసులను సీబీఐకి బదిలీ చేయాలంటూ హైకోర్టు న్యాయవాది బి.బాలయ్య సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సిద్ధమవగా.. జస్టిస్ బేలా త్రివేది తీవ్రంగా స్పందించారు. ఇలాంటి తప్పుడు పిటిషన్లపై మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వాదిస్తారని ప్రశ్నించారు.

## పథకాలకు డబ్బుల్లేవన్న బాబు
# ఓటు వేసిన ప్రజల స్పందన ఏంటి?
## ఏపీ జనాలు ఏమనుకుంటున్నారు?



**అమరావతి,జనవరి 28 (వార్తాప్రభ) :** మా ప్రభుత్వానికి పథకాలు అమలు చేయాలని ఉంది. కానీ మా వద్ద డబ్బులు లేవు అంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతోంది. ఎనిమిదో నెలలో అడుగుపెట్టింది. దీంతో దాదాపు హనీమూన్ పీరియడ్ పూర్తయింది. ఇప్పుడు పాలనతో పాటు సంక్షేమంలో తమ ముద్రను చూపించాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే చంద్రబాబు కీలక విషయాన్ని బయటపెట్టారు. సంక్షేమం అంత ఈజీ కాదని సంకేతాలు పంపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పి సంక్షేమ పథకాలు అమలు చేయలేమని సుతిమెత్తగా చెప్పుకొచ్చారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా సంక్షేమ పథకాల అమలు కొద్ది రోజులపాటు జాప్యం జరగక తప్పదని తేల్చి చెప్పారు.

**తక్షణం అమలు చేస్తామన్న హామీ బుట్ట దాఖలు..** అయితే అధికారంలోకి వచ్చిన మరుక్షణం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం ఒక్క పింఛన్ పథకాన్ని అమలు చేయగలిగారు. మూడు వేల రూపాయల నుంచి 4 వేల రూపాయలకు పింఛన్ మొత్తాన్ని పెంచారు. ఇలా పెంచిన మొత్తాన్ని ఏప్రిల్ నుంచి వర్తింపజేశారు. దీంతో సంక్షేమ పథకాలు ప్రారంభమవుతాయని అంతా భావించారు. అందుకు తగ్గట్టుగానే రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవగా మార్చారు. అందుకు ప్రత్యేక పోర్టల్ ను కూడా తయారు చేశారు. కానీ ఇది జరిగి ఏడు నెలలు అవుతున్నా అన్నదాత సుఖీభవ పథకానికి అతీ గతీ లేకుండా పోతోంది..

**జగన్ హయాంలో సంక్షేమానికి పెద్ద పేట..** వాస్తవానికి జగన్ తన హయాంలో సంక్షేమ పథకాలను అమలు చేయగలిగారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారు. కానీ అభివృద్ధిని మర్చిపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురయ్యారు. సరిగ్గా ఇదే సమయంలో తాను అధికారంలోకి వస్తే రెట్టింపు సంక్షేమం అందిస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. దీంతోపాటు అభివృద్ధిని చేసి సైతం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇంతకుముందు చంద్రబాబు సంక్షేమానికి దూరం అన్న విషయం ప్రజలకు తెలుసు. 2014 నుంచి 2019 వరకు ప్రజలు దానిని చూశారు. కానీ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ప్రజలు చంద్రబాబు వైపు చూశారు. అభివృద్ధి చేయలేదన్న విమర్శను జగన్ మూటగట్టుకోవడం, ఆపై 3 పార్టీలు కూటమి కట్టడం వంటి కారణాలతో చంద్రబాబుకు కలిసి వచ్చింది. సంక్షేమానికి చంద్రబాబు దూరమని తెలిసినా ప్రజలు పట్టం కట్టాల్సి వచ్చింది.

**అధికారంలోకి వచ్చిన తర్వాత మారిన మాట..** అధికారంలో వచ్చిన వెంటనే చంద్రబాబు మాట మార్చారు. సంక్షేమం అమలు చేయాలంటే రాష్ట్రం దివాలా అంచున ఉందని చెప్పుకొచ్చారు. గల్లా పెట్టెలో ఏమీ లేదని తేల్చేశారు. పదేపదే అదే విషయాన్ని చెప్పుకుంటూ.. ఇప్పుడు ఒక్కసారిగా బాంబు పేల్చారు. అయితే చంద్రబాబు సంక్షేమ పథకాల జాప్యం, తాజా ప్రకటనపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు మాత్రం అంతగా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే వారు జగన్ సంక్షేమ పథకాలు ఇచ్చినా పెద్దగా వైసీపీని ఆదరించలేదు. అప్పట్లో ఈ సంక్షేమ పథకాలు ఎవరు ఇమ్మన్నారు? అంటూ ఎగువ మధ్య తరగతి వారు ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో సంక్షేమ పథకాలు గతంలో తీసుకున్న సామాన్యులు మాత్రం కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం ప్రారంభించారు. అదే సమయంలో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజల్లో మాత్రం ఇంకా అసంతృప్తి కనిపించడం లేదు. మొత్తానికి అయితే కూటమి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత మొదలయింది అని మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు.

## మొగుడు పెళ్ళాల మధ్య నలిగిపోతున్న మోడీ



**న్యూఢిల్లీ,జనవరి 28 (వార్తాప్రభ) :** ఆయనకు మనందరిలా సంసారం లేదు. ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ లేవు. దేశమే నా కుటుంబం అని చెప్పుకుంటారు. ఆయనే మన ప్రధాని మోడీ. సంసారిక బాధలు లేని ఆయనకు ఇప్పుడు కొత్త సమస్య ఒకటి తలెత్తింది. వేరే వాళ్ళ సంసారిక సమస్య ఆయనకు తలనొప్పిగా మారింది. ఇద్దరు మేధావులైన భార్య భర్తల ఉన్న సైద్ధాంతిక విభేదాలు పీఎంకి తరచు ఇబ్బంది కలిగిస్తుంది. ఇంతకీ ప్రధానికి తమ సిద్ధాంతాలతో ఇబ్బంది పెడుతున్న భార్య భర్తలు ఎవరనేగా మీ ఆలోచన? మరెవరో కాదు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆమె భర్త పరకాల ప్రభాకర్.అసలు ఏమిటి వీరిద్దరి విధాన విభేదాలు అవి మోడీ కి ఎలా తలనొప్పిగా మారాయి? భారత ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురించి కొత్త గా చెప్పడానికి ఏముంటుంది. ? తెలియనిది ఏముంటుంది? స్వతంత్ర భారత దేశంలో రెండవ మహిళా ఆర్థిక మంత్రి నిర్మల. అంతే కాదు దేశం లో అత్యధిక సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ కూడా ఆమె నే. గతం లో 6 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన మొరార్జీ దేశాయ్ రికార్డ్ ని నిర్మల బ్రేక్ చేశారు. ఇప్పటికి 7 సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టారు . ఇక నిర్మల భర్త పరకాల ప్రభాకర్. దేశం లో చాలామందికి వీరిద్దరూ భార్య భర్తలని కూడా తెలియదు. సాధారణంగా వీళ్ళిద్దరూ కలసి కనిపించడం అరుదు. నిర్మల బీజేపీ నాయకురాలు. కరుడు కట్టిన హిందుత్వవాది.పరకాల ప్రభాకర్ కుటుంబం తొలినాళ్ళ నుంచి కాంగ్రెస్ వాదులు. ప్రభాకర్ తండ్రి పరకాల శేషావతారం ఉమ్మడి రాష్ట్రం లో 70 లలో మంత్రి గా చేశారు. పరకాల కుటుంబం లో వామపక్ష భావజాలం ఉన్న వాళ్లు ఉన్నారు. ప్రభాకర్ ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చదువు కున్నారు. అక్కడే డాక్టరేట్ చేసారు. నిర్మలా కూడా జేఎన్ యూ లోనే చదివారు. కానీ ఇద్దరి అభిప్రాయాలు, సిద్ధాంతాలు వేరు. 1986 లో వీళ్లిద్దరికీ విహాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె. ఆమె పేరు వాంగ్మయి . 3 ఏళ్ల క్రితం ఆమె విహాహం జరిగింది. పరకాల 2009 లో చిరంజీవి ప్రజారాజ్యం లో చేరారు. ఆ తరవాత చిరు తో విభేదించి, మెగాస్టార్ ని ఆయన పార్టీ ఆఫీస్ లోనే తిట్టిపోసి బయటకు వచ్చారు. ఆ తరవాత 2014 నుంచి 19 వరకు ఏపీ లో టీడీపీ ప్రభుత్వంలో సమాచార సలహాదారు గా పనిచేశారు. పరకాల కోటరీ బాబు చుట్టూ కోట కట్టిందనే విమర్శలు వచ్చాయి. తరవాత చంద్రబాబు కి కూడా దూరమయ్యారు.అప్పటి నుంచి పరకాల మోడీ విధానాలపై పోరాటం చేస్తున్నారు. ఆయన భార్య సాక్షాత్తు దేశ ఆర్థిక మంత్రి. ప్రధాని మోడీకి రైట్ హ్యాండ్. కానీ ఒకే కుటుంబం లో రెండు విధానాలు. పరకాల నిత్యం బీజేపీ, మోడీ విధానాలను ఉతికి అరేస్తూ ఉంటారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా లో ఆర్టికల్స్ రాస్తూ%ా%. తరచు చర్చల్లో పాల్గొంటూ ఉంటారు. ప్రధానంగా కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, మతతత్వ ధోరణులుని ఎండగడుతూ ఉంటారు. బీజేపీ ఈవీఎం లను టాంపర్ చేస్తోందని, ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందన్నది ప్రభాకర్ ఆరోపణ. దీనిపై ఆయన వన్ మాన్ ఆర్మీ లా పోరాడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పోలింగ్ రోజు చివరి గంటలో జరిగిన ఓవర్ ఓటింగ్ పై విరుచుకు పడ్డారు పరకాల. స్పష్టంగా ఓటింగ్ పర్సెంటేజ్ తో సహా అన్ని వివరాలు బయట పెట్టారు. పరకాల వాదన విన్న వాళ్లెవరికైనా బీజేపీ చాలా రాష్ట్రాల్లో ఎన్నికల అక్రమాలుకు పాల్పడుతుందనే అనుమానం కచ్చితంగా వస్తుంది. భార్య స్వయంగా మోడీ కాబినెట్ లో 10 ఏళ్లుగా మంత్రి. అందునా ఆర్థిక మంత్రి. తాను చేసే ప్రతి విమర్శ మోడీ ని, బీజేపీ ని మాత్రమే కాదు దానిలో తన సతీమణి కూడా ఉన్నారని తెలిసినా పరకాల వెనక్కి తగ్గరు. పరకాల ధోరణి ఆర్థికమంత్రి నిర్మల కి అవమానకరంగా, తలనొప్పి గా మారినా ఆమె ఎప్పుడు బయట పడలేదు. అలాగని ఒత్తిడికి గురై తన విధానాలు మార్చుకోలేదు. పార్టీ ని వదిలి పెట్టలేదు. బీజేపీ కూడా ఎప్పుడూ వీరిద్దరి మధ్య విధానపరమైన దూరాన్ని గురించి చర్చించలేదు. కానీ మీడియా లోనూ, రాజకీయపార్టీల్లోను పరకాల, నిర్మల మధ్య జరుగుతున్న సైద్ధాంతిక యుద్ధం గురించి చర్చ జరుగుతూనే ఉంది. ప్రధాని మోడీ కి కూడా ఇదంతా తెలుసు. బీజేపీ లో కీలక నాయకురాలు,

## టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించాలి

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,జనవరి 28 (వార్తాప్రభ) :** కార్పొరేట్ కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రమందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతో పాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా..? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటారని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగులతో సైతం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంజేపీ ఉద్యోగులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు మంత్రి సవితను ఎంజేపీ ఉద్యోగ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం

● రాష్ట్రంలో కీలకమైన గుంటూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ● ఇంచార్జి మంత్రి గా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**గుంటూరు,జనవరి 28 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా వ్యవసాయం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్, పౌర సరఫరాలు, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, పరిశ్రమలు, స్కిల్, గృహ నిర్మాణం, వైద్య, గుంటూరు నగరపాలక సంస్థ యంటీయంసీ హౌసింగ్, డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్మెంట్ ఏజెన్సీ, మెడికల్ అండ్ హెల్త్ విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, విద్యా శాఖలపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. గుంటూరు జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించామని, స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో కలిసి, వారి సూచనలు పరిగణలోకి తీసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.. ఈ అంశంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయము చేసుకోవాలని సూచించారు.. ప్రభుత్వ సంక్షేమ గణంకాలను ఎమ్మెల్యేలకు తెలపడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఎంత సంక్షేమం అందిస్తుందో తెలుస్తుందన్నారు.. రెవిన్యూ, వ్యవసాయ శాఖ, బ్యాంకర్లు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు.. కౌలు రైతుల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం కౌలు రైతుల కోసం కొత్త చట్టం తెస్తుందన్నారు.. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు, రుణాల విషయంలో బ్యాంకర్లు కౌలు రైతులని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.. మార్చి 15 లోగా సంబంధిత సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.. దుగ్గిరాల శుభం కోల్డ్ స్టోరేజ్ వల్ల ధాన్యం నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం, ప్రత్తి పంటకు మద్దతు ధరపై చర్చిస్తున్నామన్నారు.మినీ గోకులాలు, పశు ఆరోగ్య శిబిరాల పై మంత్రి మాట్లాడారు గుంటూరు చానల్ విస్తరణ, కాలువల ఆధునీకరణ తద్వారా వ్యవసాయ రంగంలో అదనపు నీటి సౌకర్యం అంశం పై మంత్రి అధికారులతో చర్చించారు.. నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం తెచ్చిన నూతన ఇండస్ట్రీయల్ పాలసీపై అవగాహన కల్పించాలన్నారు.. మన బడి- మన భవిష్యత్ లో జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి దుర్గేష్ అడిగి తెలుసుకున్నారు.. పీఎంఏవై క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో అందించే గృహాల వివరాలను మంత్రి దుర్గేష్ అడిగి తెలుసుకున్నారు.. త్వరితగతిన ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి లో అందుతున్న వైద్య సేవలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు.. చాలా ప్రాంతాలనుండి వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు కృషి చేయాలన్నారు.. బర్న్స్ వార్డ్ స్థితిగతులని అడిగి తెలుసుకున్నారు.. గుంటూరు జిల్లాలో గుంతలరహిత రోడ్ల స్థితిగతులపై మంత్రి దుర్గేష్ అధికారులను ఆరా తీశారు. జిల్లాలో 335 కి. మీ రోడ్లు(65శాతం) మేర ప్యాచ్ వర్క్ పూర్తి అయిందని ఫిబ్రవరి 15 నాటికి మిగితా పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు..గడిచిన ఐదేళ్లలో తట్టెడు మట్టి వేయలేదని మంత్రి విమర్శించారు. కొత్త రోడ్లు వేయాలంటే అవసరం అయిన నిధుల కోసం కృషి చేస్తామన్నారు.. మంత్రి నాదెండ్ల మనోహర్ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు, 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్ లు ఉన్నాయన్నారు. గుంటూరు జిల్లాలో 3.83 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేశామన్నారు..అంతిమంగా ఎక్కువ మంది వినియోగదారులకు లబ్ధి చేకూర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు..రేషన్ వాహనాల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై చర్చిస్తామన్నారు.. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అధికారులు వర్క్ షాప్ లు నిర్వహించాలని, ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వ కార్యక్రమాల గురించి తెలపాలని కోరారు.. పనుల ఆలస్యానికి అధికారులు స్పష్టమైన కారణాలు చెప్పాలని ప్రజా ప్రతినిధులు వెల్లడించారు...ప్రజల జీవన ప్రమాణాలు పెంచుదామన్నారు.. గుంటూరు జిల్లా సమీక్ష సమావేశంలో రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, కేఎస్ లక్ష్మణ రావు, మురుగుడు హనుమంత్ రావు, కల్పలతా రెడ్డి, ఏసు రత్నం, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జేసీ భార్గవ్ తేజ్, డిఆర్వో ఖాజావలి, గుంటూరు మునిసిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 8,070 దరఖాస్తులు

● సింహ భాగం 6,354 దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసమే ● దరఖాస్తులను స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య



**హైదరాబాద్,జనవరి 28 (వార్తాప్రభ) :** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ప్రజావాణిలో 8,070 దరఖాస్తులు అందాయి. అందులో సింహభాగం 6,354 దరఖాస్తులు కేవలం ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. ప్రజావాణి ఇన్చార్జి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారి సమస్యలను విని దరఖాస్తులపై ఇండస్ట్మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 192 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు 135, రెవెన్యూ శాఖకు సంబంధించిన 46, ఇతర శాఖలకు సంబంధించి 95 దరఖాస్తులు అందాయి. రేషన్ కార్డుల కోసం 1,248 దరఖాస్తులు అందాయి.

### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, పాయకాపురం, పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్, ఎల్‌బిఎస్ నగర్, ప్లాటు నెం.775రు, డోరు నెం.77-184-7 కాపురస్తులు గుంజ జమలయ్య గారి కుమారుడు గుంజ పుల్లయ్య అను నేను ది.24-01-2025వ తేదీ ఉదయం 11 గంటలకు యాక్టివా బండిపై విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో డాబాకొట్ల వద్ద జిరాక్సుకు వెళ్ళియుండగా కవర్‌లో ఉంచిన నా ఒరిజినల్ పాస్‌పోర్టు మరియు కొన్ని కాగితములు పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7837789999

# మచిలీపట్నం నుండి కుంభమేళాకు అదనపు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయండి

● ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేసిన బూరగడ్డ శ్రీనాథ్



**పెడన,జనవరి 28 (వార్తాప్రభ) :** కుంభమేళా కార్యక్రమానికి విపరీతమైన డిమాండ్ ఉన్నందున మచిలీపట్నం నుండి కుంభమేళా వరకు అదనపు ప్రత్యేక రైలు సేవలను ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్తు కృష్ణాజిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ప్రధానమంత్రి కి లేఖ రాశారు. మచిలీపట్నం నుండి 5వ తేదీన బయ లుదేరాల్సిన రైలులో ప్రస్తుతం గణనీయమైన వెయిటింగ్ లిస్ట్ ఉంది ఇది కుంభమేళాకు ప్రయాణించడానికి అధిక స్థాయి ఆసక్తి అవసరాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమం యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రాము ఖ్యతను దృష్టిలో ఉంచుకుని పాల్గొనాలనుకునే యాత్రికుల అవసరాలను తీర్చడం చాలా ముఖ్యం అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కుం భమేళాకు ఎక్కువ మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణి ంచేలా అదనపు ప్రత్యేక రైలు సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ఇది ప్రస్తుత నిరీక్షణ జాబితాను తగ్గించడమే కాకుండా, ఈ ముఖ్యమైన ప్ర యాణాన్ని చేసేవారికి మొత్తం ప్రయాణ అనుభవాన్ని కూడా మెరుగు పరుస్తుందన్నారు. యాత్రికులకు మద్దతుగా కొన్ని అంశాలని అమలు చేయడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని బూరగడ్డ కోరారు. ఛార్జీల సబ్సిడీని అందించడం వల్ల చాలా మంది వ్యక్తులు కుటుంబాలకు ప్రయాణం మరింత సరసమైనదిగా ఉంటుందనారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో ఎక్కువ మంది పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. తత్కాల్ ఛార్జీలను తగ్గించడం చివరి నిమిషంలో ప్రయాణ ఏర్పాట్లు చేయాల్సిన వారికి సహాయపడుతుంది, అధిక ఖర్చులు లేకుండా వారు తమ సీట్లను భద్రంగా ఉంచుకోగలరని అన్నారు. సాధారణ సీట్లలో పెరుగుదల రైళ్లలో అందుబాటులో ఉన్న సాధారణ సీట్ల సంఖ్యను విస్తరించడం అధిక డిమాండ్ను మరింత తీర్చగలదు ఎక్కువ మంది ప్రయాణికులు సుదీర్ఘ వెయిటింగ్ లిస్టుల ఒత్తిడి లేకుండా ప్రయాణించగలరని పేర్కొన్నారు. ఈ చర్యలు హాజరైన వారందరికీ ప్రయాణ అనుభవాన్ని గణనీయంగా పెంచుతాయని శ్రీనాథ్ తెలిపారు.

# "పిఎం సూర్య ఘర్ యోజన" పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి - ఆర్డీవో బాలకృష్ణ

**నందిగామ, జనవరి 28 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నందిగామ ఆర్డిఓ కే బాలకృష్ణ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన"పథకం పై జరిగిన అవగాహన ర్యాలీలో మునిసిపల్ కమిషనర్ రమణబాబు, తహసిల్దార్ సురేష్,చైర్మన్ ఓర్సు శ్రీలక్ష్మిలతో కలిసి ఆర్డీవో బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ను ఇంటిపై అమరిస్తే విద్యుత్ ఆదా అవడమే కాకుండా వారు ఉత్పత్తి చేసిన విద్యుత్ ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అదేవిధంగా 70 వేల రూపాయల విలువగల ఒక కిలో వాట్ సోలార్ టాప్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 30 వేల రూపాయలు రాయితీ ఇస్తుందన్నారు. మిగతా మొత్తాన్ని బ్యాంకులు రుణంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు తమ వాటాగా కేవలం 10 శాతాన్ని భరించగలగాలని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో రెవెన్యూ, మున్సిపల్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పీఎం సూర్య ఘర్ తో కరెంటు బిల్లులకు చెక్ పెట్టవచ్చు

● మిగులు విద్యుత్ ఆదాయ వనరుగా తోడ్పడుతుంది ● సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోండి ● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ● జి.కొండూరులో సూర్య ఘర్ పథకంపై అవగాహన ర్యాలీ





**జి.కొండూరు,జనవరి 28 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం తో కరెంటు బిల్లులకు చెక్ పెట్టవచ్చు అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి బివి రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకుల తో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడలి నుంచి పులివాగు వంతెన వరకు ర్యాలీ కొనసాగింది. పీఎం సూర్య ఘర్ తో కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ అడుగులు వేయాలన్నారు. సౌర విద్యుత్‌ను ఉపయో గించుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందన్నారు. ఇంటి పైకప్పు పై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవ్వరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. హైదరాబాదులో, ఐతవరంలో తమ ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఎప్పుడో అమర్చినట్లు వెల్లడించారు. కార్లు, ఎలక్ట్రానిక్ బైక్స్, విద్యుత్తు ఉపకరణాలను అన్నింటికీ చార్జింగ్ కు కూడా సోలార్ ద్వారా విద్యుత్తు పొందవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ కూడా దీనిపై పెద్ద ఎత్తున ప్రజల ను, అధికార యంత్రాంగాన్ని చైతన్య పర్చుతున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గానికి 15 వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ యోజన గృహ వినియోగ దారులకు మాత్రమే వర్తిస్తుందని, ఈ పథకం కింద 3 రకాల సామర్థ్యంతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి (పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి) పాపారావు,తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు, బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), పటాపంచల నరసింహారావు, అంకెం ఇందిరా ప్రియదర్శిని,కాజ బ్రహ్మయ్య, బూరుసు శివ, మంగళంపాటి వెంకటేశ్వరరావు,బొర్రా అశోక్, పజ్జూరు రామకృష్ణ,పజ్జూరు శ్రీనివాసరావు, బాధినేని సీతారామరాజు,బడుగు రమేష్ బాబు,వుయ్యూరు చంద్రశేఖర్ వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1700 క్యూసెక్కులు నీరు అందిస్తాం

● నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటి సంఘం చైర్మన్ కోట బాబురావు



**విస్సన్నపేట,జనవరి 28 (వార్తాప్రభ) :** నాగార్జునసాగర్ ఎడమ కాలువ 117 రెగ్యులేటర్ పరిధిలో ఉన్న భూములకు 1700 క్యూసెక్కుల నీరు అవసరమని చైర్మన్ కోట బాబురావు మీడియా సమావేశంలో తెలియజేశారు. వేంపాడు మైలవరం నూజివీడు జమలాపురం మేజర్ పరిధిలో సుమారు 23 లక్షల ఎకరాలు భూముల ఆయకట్టు రైతులకు నీరు అందించిన వారవుతామని ఆయన చెప్పారు. ఈ విషయమై తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, ఎన్ఎస్ పి ఎస్ ఇ మోహిద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డివైడర్ కథ సుఖాంతం



**విస్సన్నపేట,జనవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రెడ్డిగూడెం రోడ్డులోని డివైడర్ పగలగొట్టిన సంఘటనలో జరిగిన ఫిర్యాదులు కారణంగా ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏడుకొండలు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఫిర్యాదు దారుల కోరిక మేరకు డివైడర్ పునర్ నిర్మించే బాటలో సమస్య పరిష్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఇ రోజా కుమారి ఏఇ గాయత్రి మరియు ఫిర్యాదారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా నాగరాజు

● గల్లీ నుంచి ఢిల్లీ దాకా పాకిన సొంటి



**పెడన,జనవరి 28 (వార్తాప్రభ) :** తానింతయి వటుడింతయి అన్నట్టుగా శొంఠి నాగరాజు నాగరాజు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగారు. సమస్యల మీద చిన్నచిన్న ఉద్యమాలతో ప్రారంభమైన ఆయన జీవితం ఈరోజు ఢిల్లీ వరకు సాగింది. ఈ స్థాయికి ఎదగడం సామాన్యమైన విషయం కాదు. అది కూడా కాంగ్రెస్ పార్టీలో. కష్టేఫలి అన్నట్టుగా నాగరాజు ఎదిగారు. ఒక్కసారిగా నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం దేశ స్థాయికి ఎదగటం మామూలు విషయం కానే కాదు. ఎంతో కృషి పట్టుదల ఉంటే గాని అది సాధ్యం కాదు. ఫిబ్రవరి 5 తేదీన ఢిల్లీలో జరిగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ పెడన నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సొంటి నాగరాజును నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ నుంచి మంగళవారం నాడు ఉత్తర్వులు అందాయి. రాష్ట్రంలోని సీమపురి నియోజకవర్గానికి ఆయనను ఇన్చార్జిగా నియమించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన నాగరాజు గల్లి నుంచి ఢిల్లీ వరకు పాకారు. పార్టీ నాకేమిచ్చింది అని కాకుండా పార్టీకి నేనేమిచ్చాను అన్న రీతిలో నాగరాజు పని చేసుకుంటూ పోయారు. దీంతో అదిష్టానం దృష్టిలో పడ్డారు. తారాజువ్వలా దూసుకుపోతున్న నాగరాజు భవిష్యత్తు రాజకీయంగా ఎలా ఉండబోతుందో అని సర్వత్ర ఆసక్తి నెలకుంది.

# దబ్బాకుపల్లి లొ మెగా పశు వైద్య శిబిరము



**వత్సవాయి,జనవరి 28 (వార్తా ప్రభ) :** మండలంలోని దబ్బాకుపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రం నందు మెగా పశు ఆరోగ్య శిబిరము నిర్వహించారు ఈ క్రమంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొట్టే నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ మోజస్ వెస్లీ జగ్గయ్యపేట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయసంచాలకులు భవానీ ప్రసాద్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు నందిగామ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా లేగ దూడలకు అందాల పోటీలను నిర్వహించి ప్రథమ మరియు ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖ నాయకులు వెచ్చ అచ్యుత వంశీకృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎల్.ఓ.సిలు అందజేత



**విజయవాడ రూరల్,(గొల్లపూడి), జనవరి 28 (వార్తాప్రభ) :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గొల్లపూడి లోని తమ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గంలో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద మంజూరైన రూ.4.97 లక్షలను ఎల్.ఓ.సిల రూపం లో లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. వీటితో పాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చులు నిమిత్తం 10000 అందజేత



**మచిలీపట్నం,జనవరి 28 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కానూరు పాత రెడ్డిపాలెం కాపురస్తులైన కోమట్ల నాగేందర్ రెడ్డి హఠాత్తుగా మంగళవారం మరణించారు. కానూరు శ్రీ వెంకటేశ్వర పిఎసిఎస్ తరపున కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ గోపు సత్యనారాయణ చేతుల మీదగా కోమట్ల నాగేందర్ రెడ్డి భార్య అయిన సరోజినీ కి మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అడపా శ్రీనివాసరావు ,వెంకటేశ్వర రెడ్డి, సుబ్బ రెడ్డి ,యుగంధర్ రెడ్డి , చెబోయిన సత్యనారాయణ , కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ,గ్రామ పెద్దలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జె కె ఎస్ కృత్తివెన్ను మండల కార్యదర్శిగా పిన్నెంటి ముత్యాలరావు....



**కృత్తివెన్ను,జనవరి 28 (వార్తాప్రభ) :** జాతీయ కాపు సంఘం కృత్తివెన్ను మండల కార్యదర్శి గా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం గాంధీనగరం గ్రామానికి చెందిన పిన్నెంటి ముత్యాలరావును నియమిస్తూ జాతీయ కాపు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు కూనసాని నాగబాబు మంగళవారం నాడు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జేకేఎస్ నియమ నిబంధనలకు అనుసరించి పని చేస్తానని జాతీయ కాపు సంఘం చేపట్టబోయే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని తెలియజేశారు. కాపు సామాజిక వర్గ అభివృద్ధికి వారి హక్కుల సాధన కోసం జె కె ఎస్ కమిటీ వారు తీసుకునే అన్ని నిర్ణయాలను తూచా తప్పకుండా కృత్తివెన్ను మండలంలో అనుసరిస్తానని తెలియపరిచారు. తన ఈ నియామకానికి సహాయ సహకారాలు అందించిన జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణమురళీకృష్ణ నాయుడికి బసవ చిన్న బాబుకు గోలకోటి వెంకటరెడ్డికి కృష్ణాజిల్లా అధ్యక్షుడు మరియు దక్షిణ కోస్తా జిల్లా కన్వీనర్ కూనసాని నాగబాబుకు జిల్లా ఉపాధ్యక్షుడు గల్లా రామాంజనేయులకు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు జె కె ఎస్ దక్షిణ కోస్తా జిల్లాల సెక్రటరీ గౌరిశెట్టి నాగరాజు ( జి ఎన్ ఆర్ )కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'గాంధేయం' కవితా గోష్ఠి కి సూర్య కుమార్ కి ఆహ్వానం



**పోడూరు,జనవరి 28 (వార్తాప్రభ) :** మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని సర్వోదయ మండలి వారి ఆధ్వర్యంలో బుధవారం భీమవరంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ట్రస్ట్ నందు నిర్వహిస్తున్న 'గాంధేయం' కవితా గోష్టికి పోడూరు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువు ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ కి సంస్థ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు నుండి ఆహ్వానం అందిందని, కవితా గోష్టి కి హాజరౌతున్నట్లు సూర్య కుమార్ విలేకరులకు తెలిపారు.

# జొన్నలగడ్డ ను పరామర్శించిన.. తన్నీరు..



**పెనుగంచిప్రోలు,జనవరి 28 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని పడమర బజారు దళిత వాడకు చెందిన జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు,విషయాన్ని తెలుసుకొని మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి వెంకటేశ్వర్లు ను జగ్గయ్యపేట నియోజకవర్గ వై సి పి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కాపుడి గాంధీ పరామర్శించారు.

# పెనుమల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు పూర్వ విద్యార్థుల వితరణ





**పెడన,జనవరి 28 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు పూర్వ విద్యార్థులు వితరణ చూపారు. 1986 87వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తున్నారు. వీరు ఇటీవలే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 38 సంవత్సరాల తర్వాత నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నక్షత్రదంత వైద్య శాలఅధినేత డా.కొమ్మా బ్రహ్మారావు సింగంశెట్టి రమణ మునగాల జయకిషోర్ శేషు ఎద్దు శ్రీనివాసరావు తదితరులు హై స్కూల్ అభివృద్ధికి ఒక నిర్ణయానికి వచ్చారు. రావడమే తరువాయి కార్యాచరణలోకి దిగి స్కూలుకు కలర్ ప్రింటర్ తోపాటు లక్ష రూపాయలను సేకరించి బ్యాంకులో డిపాజిట్ చేశారు. దీని మీద వచ్చే వడ్డీని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన అందించే విధంగా ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన ప్రూఫ్ లను హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం నాడు ఎస్ ఎమ్ సి చైర్మన్ నాగరాజు ప్రధానోపాధ్యాయురాలు జీవి విజయ కుమారి లకు అందజేశారు. పాఠశాల ఏర్పడిన 55 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఈ బ్యాచ్ చేసిన పనిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వస్తారన్న ఆశాభావాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు. వారిని సమీకరించే బాధ్యతను చైర్మన్ కు అప్పగించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాంబాబు అంకాలరావు సరళాదేవి రాజ్యలక్ష్మి గణేష్ సురేష్ వర్ధన్ కమలాకర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మతో కలిసి ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రెండవసారి నవ్యాంధ్ర రాష్ట్ర పగ్గాలు చేపట్టినప్పటి నుండి ప్రజలు,పార్టీ శ్రేణుల సమస్యల్ని నేరుగా తెలుసుకోవడానికి చేపట్టిన ప్రక్రియలో భాగంగా ప్రతిరోజు కేంద్ర కార్యాలయంలో ఆయా వర్గాల నుండి వినతులు స్వీకరించటం పాఠకులకు తెలిసినదే. మంగళవారం కేంద్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలు,పార్టీ శ్రేణుల నుండి స్వీకరించిన వినతులను సత్వర పరిష్కారం కోసం మంత్రి కవితమ్మ,ప్రభుత్వం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తక్షణమే చర్యలు చేపట్టారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, జనవరి 28 (వార్తాప్రభ) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. నెలవారీ సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాలతో గోదాముకు ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ తదితర విభాగాల సమన్వయంతో ఈవీఎం గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణతో గట్టి నిఘా పెట్టినట్లు వివరించారు. తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాల్‌రెడ్డితో పాటు వై.రామయ్య (టీడీపీ), రాజా (బీజేపీ), ఏసుదాసు (ఐఎన్సీ) తదితరులు పాల్గొన్నారు.

# చిలుక ఏజెంట్ కాదు.. ఏవన్ ఆఫీసర్!!

**ప్రతి కార్మికుడితో సోదర, స్నేహభావం అతని సొంతం**
**11వ గని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి కంపెనీలో చిలుక శ్రీనివాస్ ఏజెంట్ కాదు.. ఏవన్ ఆఫీసర్ అని కొనియాడారు 11వ గని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్. ఈ మేరకు మంగళవారం గని ఆవరణలో ఏజెంట్ ఆఫీసర్ చిలుక శ్రీనివాసును ఘనంగా సన్మానించారు టీబీజీకేఎస్ నాయకులు. ఈ సందర్భంగా పిట్ సెక్రటరీ వాసాల జోసెఫ్ మాట్లాడుతూ... ప్రతి కార్మికుడితో సోదర, స్నేహభావం అతని సొంతం అని ప్రశంసించారు. సంస్థకి ఎన్ని సంవత్సరాలు సర్వీస్ అందించా మనేది ముఖ్యం కాదు అని, ఎంతమందితో కలిసి మెలిసి విధులు నిర్వర్తించామనేది ముఖ్యమని అందుకు సాక్షాత్తు నిదర్శనం గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో చెల్పూరి సతీష్, రాజేశం, సురేందర్, సందీప్, రామకృష్ణ పాల్గొన్నారు.

## గద్దర్ అన్న పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**తొర్రూర్ జనవరి 28(వార్తా ప్రభ)**ప్రజాయుద్ధ నౌకగద్దరన్న పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని పంజాల బుచ్చి రాముల అన్నారు. తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ సాంస్కృతిక శాఖ అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేవ కళాకారులు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చి రాములు కేదాసు రమేష్ మాట్లాడుతూ, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న పై, చేసిన అనుచిత వ్యాఖ్యలను, బండి సంజయ్, వెనక్కి తీసుకొని యావత్ కళాకారుల లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో కులాల మధ్య మతాల మధ్య, కళాకారుల మధ్య, చిచ్చు పెట్టాలని, చూస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. గద్దర్ అన్న తెలంగాణ సమాజమే కాక దేశ ప్రజల గుండెల్లో తనదైన శైలిలో పాటల ద్వారా మాటల ద్వారా చెరగని ముద్ర వేసుకొని ప్రజా చైతన్యానికి, పురుడు పోసిన గొప్ప వ్యక్తి గద్దర్ అన్న అన్నారు. ఇలాంటి ప్రజాయుద్ధం నౌక అయిన గద్దర్ అన్నను, అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ కి తెలంగాణ ప్రాంతంలో రాజకీయ పుట్టగతులు ఉండవని జోష్యం చెప్పారు. సంజయ్ తెలంగాణ ప్రాంతంలో తన తీరు మార్చుకోకపోతే, బిజెపి పార్టీకి బండి సంజయ్ కి, తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు సుంచు సంతోష్ మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు చెట్టబోయిన యాకన్నా పసునూరి జంపయ్య బురా సాగర్ గిరిదర్ బచ్చలి వెంకన్న వినయ్ మహేష్ ప్రభాకర్ రామూర్తి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అమ్మ ఎవరికైనా మాతృమూర్తినే!!

- దోస్త్ గాళ్ళం... ఆపదలో ఆదుకునేటోళ్లం
- బడి నేర్పిన జీవితం ఇబ్బందుల్లో భరోసా ఇవ్వడం



**పెద్దపల్లి /గోదావరిఖని: జనవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**అమ్మ ఎవరికైనా మాతృమూర్తినే అని నిరూపించారు 1999 వ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న శ్రీరామ విద్యాలయం విద్యార్థులు. సోషల్ మీడియా వాట్సప్ యాప్ ద్వారా ఏర్పాటు చేసుకున్న గ్రూప్ ద్వారా నిత్యం టచ్ లో ఉంటున్న ఫ్రెండ్స్ తన చిన్ననాటి మిత్రుడు నగేష్ మాతృమూర్తి చనిపోయిన సందర్భంగా మంగళవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం నేరుగా మిత్రునికి అందజేసి భరోసా కల్పించారు. దోస్త్ గాళ్ళం... ఆపదలో ఆదుకునేటోళ్లం అని నిరూపించారు. బడి నేర్పిన జీవితం ఇబ్బందుల్లో భరోసా ఇవ్వడం అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఐ రెడ్డి మధు, కోటేశ్వర్, రమేష్, యుగేందర్, రాజు, శ్రీను, జ్యోతి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ,ఎస్పీకి పవిత్ర జలం పంపిణీ

**అదిలాబాద్ జనవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** మంగళవారం రోజు 144 సం:ల తరువాత ప్రయగరాజ్ లో ఇటువంటి మహా కుంభమేళ జరగడం దాన్ని సందర్శించి అందులో పుణ్య స్నానాలు చేయడం ఎంతో అదృష్టం మని అక్కడికి వెళ్ళలేని వాళ్ళ కు సనాతన హిందూ ఉత్సవ సమితి వారు అక్కడి నుంచి తెచ్చిన పత్రజలాన్ని భక్తులకు పంపిణీ చేయడం అభినందనీయమని పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్ , ఎస్పీ గౌస్ ఆలం అన్నారు.సమితి ఆధ్వర్యంలో మహా కుంభమేళ పవిత్ర జలాన్ని కమండలం లో నింపి అందజేశారు.కార్యక్రమము నందు సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష,కార్యదర్శులు ప్రమోద్ కుమార్ ఖత్రి,గేడం మాధవ్,సభ్యులు కందుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చతుర్ధ పుష్కరోత్సవ ప్రయుక్త పంచాశ బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన వెంకన్న ఆలయం

- 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- 31న కుంభాభిషేకానికి హాజరుకానున్న చిన్నజీయర్ స్వామి





**మల్కాజిగిరి :జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మీర్ పేట మౌలాలి మంగాపురం కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు వెంకన్న ఆలయం ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుంభాభిషేకం జరగనుంది. ఈ కుంభాభిషేకానికి త్రిదండి చిన్నజీయర్ స్వామి హాజరు కానున్నారు. అలాగే ఫిబ్రవరి 1వ తేదీన చిన్నజీయర్ స్వామి చేతులమీదుగా నూతన శిఖర ప్రతిష్ట జరగనుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చతుర్ధ పుష్కరోత్సవ ప్రయుక్త పంచాశ బ్రహ్మోత్సవాలు 9 రోజులపాటు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ . బి రవీంద్ర రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి కళ్యాణం, లక్ష పుష్పర్చన , అష్టోత్తర కలశాభిషేకం , ఇష్టి హోమం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతి రోజు ఉదయం సుప్రభాతసేవ, ప్రాతరాధన, సేవాకాలం, బాలభోగం తీర్థ ప్రసాద గోష్టి , శాంతి పాఠం , ద్వారా తోరణ పూజ, చతుస్థానార్చనమ్, మూలమంత్ర హవనం, బలిహరణ నిర్వహిస్తామని వివరించారు. 30న గురువారం అంకురార్పణ, 31న సాయంత్రం 6గంటలకు శేష వాహన సేవకు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి హాజరవుతారని తెలిపారు. రెండేళ్ల వయసులో ఇక్కడకు వచ్చిన తనకు ప్రస్తుతం 50 సంవత్సరాలు వచ్చాయని, ప్రస్తుతం 50 ఏళ్ళ ఉత్సవాలు జరగడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ అర్చకులు రామాచార్యులు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహిళా భక్తులు కోలాట ప్రదర్శనను నిర్వహించేందుకు రిహార్సల్స్ చేస్తున్నారు.

# బొగ్గు కాల్చితే వచ్చేది పొగ... మిగిలేది బూడిద!!

- "సూపర్ థర్మల్"కి అనుకూలమే డిమాండ్లు నెరవేర్చండి
- మా నీళ్లు, మా బొగ్గు, మా భూమి, అందుకే ఉద్యోగాలు కూడా మావే
- అత్యధిక సి.ఎస్.ఆర్. నిధులు కేటాయించి అన్ని రకాల అభివృద్ధి పనులు చేయాలి
- ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక భరోసానివ్వాలి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**బొగ్గు కాల్చితే వచ్చేది పొగ... మిగిలేది బూడిద కాబట్టి... ఇంతటి తీవ్రమైన బాధలు అనుభవిస్తున్న ప్రభావిత ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి డిమాండ్లన్నింటినీ పరిష్కారం చేయాలని తెలంగాణ సూపర్ థర్మల్ (బొగ్గు ఆధారిత) పవర్ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రామగుండం ప్రజాప్రతినిధిగా తన గొంతుక వినిపించారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. మంగళవారం ఎన్టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్విరాన్మెంటల్ పబ్లిక్ హియరింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని డిమాండ్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ద్వారా ఎన్టిపిసి యాజమాన్యానికి తెలియజేశారు. 3%౩%800 మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకి పూర్తి అనుకూలమే అయినప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధిగా ప్రజల డిమాండ్లను ఎన్టిపిసి యాజమాన్యం కచ్చితంగా నెరవేర్చాలని కోరారు. మా నీళ్లు, మా బొగ్గు, మా భూమి అందుకే ఉద్యోగాలు కూడా మావే అని అన్నారు. అత్యధిక సి.ఎస్.ఆర్. నిధులు కేటాయించి అన్ని రకాల అభివృద్ధి పనులు చేయాలి అని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక భరోసానివ్వాలి అని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశలో సూర్య దినపత్రిక

**సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**
**దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**



**దంతాలపల్లి జనవరి 28(వార్తా ప్రభ)** మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ పంతం విజయేందర్ ఆధ్వర్యంలో2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా వ్యవహరించే వి పత్రికలని అన్నారు,సూర్య దినపత్రిక ఎల్లవేళలా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజలకు న్యాయం జరిగేవిధంగా ముందుకు సాగుతున్న దినపత్రిక సూర్య అని అన్నారు,పాఠకుల మనసుకు అనుగుణంగా ముందుకు సాగితుందని సూర్య పత్రిక పనితీరును కొనియాడారు ఈ సందర్భంగా పాఠకులకు ప్రజలకు నూతనసంత్సరా శుభాకాంక్షల తెలియజేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యునిన్ నాయకులు పంతం సురేందర్, అనపర్తి వీరన్న, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,నర్సయ్య,కానిస్టేబుల్ వెంకన్న,రాజు, సురేష్,షెఫీ,శంకర్,లోకేష్,శ్యామ్, మాజీ సర్పంచి అల్లం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు వలయంలో ప్రజాభిప్రాయ సేకరణ!!

- అందరి నోట ఒకటే మాట స్థానికులకే ఉద్యోగాలు
- భరిస్తున్న బతుకులకు అభివృద్ధితో కూడిన భరోసా




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఫేజ్2 పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పోలీసు వలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో తమ గొంతును వినిపించాలనుకున్న ప్రతిపక్ష నేతలు, కార్మిక సంఘాల నాయకులు, సోషల్ మీడియా ఫైటర్లు పోలీసుల ముందస్తు అరెస్టుకు బలయ్యారు. ఇక ఏ ఇబ్బంది ఉండదు అని భావించిన ప్రజలను, స్వచ్ఛంద సేవకులను, డాక్టర్లను, లాయర్లను, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులను, మీడియాను అనుమతించారు. ముందుగా కలెక్టర్ పవర్ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు. అనంతరం పర్యావరణాధికారులు కాలుష్య, వాతావరణ అంశాలను వెల్లడించారు. ఎమ్మెల్యే సంభాషణ పూర్తయిన తర్వాత, స్లిప్పులపై రాసిచ్చిన వారిని ఆహ్వానించి వారు చెప్పిన అంశాలను రికార్డు చేశారు. ముఖ్యంగా అందరి నోటా ఒకటే మాట అన్నట్టుగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ ప్రధానంగా వినిపించినది. భరిస్తున్న బతుకులకు అభివృద్ధితో కూడిన భరోసా దక్కాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం-ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 28 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన పగడాల షామిలి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,20,000/- రెండు లక్షల ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం.ఆర్.ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని మరియు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కి చెందిన వల్లేపల్లి వెంకట్ నరేష్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 1,10,000/- ఒక లక్ష పది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాన్ని మొత్తం 3,30,000/- రూపాయలు ఎల్ఓసి మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ఇబ్రహీం,రాజు యాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
# హైదరాబాద్

## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

- నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యకుడు చెల్లమల్ల కిరణ్
- జిల్లా నాయకులు పంతం విజయేందర్
- దంతాలపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న



**దంతాలపల్లి జనవరి 28(వార్తా ప్రభ)**డోర్నకల్ నియోజక వర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెల మల్ల కిరణ్,ప్రింట్ మీడియా జిల్లా నాయకులు పంతం విజయేందర్ డిమాండ్ చేసారు.దంతాలపల్లి మండల కేంద్రంలో అనపర్తి వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టుల అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల స్థితి గతులు మారడం లేదని పేర్కొన్నారు.ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా చొరవ చూపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్%ఎ%ప్రింట్ మీడియా జర్నలిస్టునాయకులు వెంకట్ రెడ్డి,సురేందర్,ప్రభాకర్ శ్రీనాథ్,విజయ్,సృజాన్,సతీష్,నాగరాజు,వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాతంగి కాలనీ లిఫ్ట్ చేయాలి!!

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**
**బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
**బిజెపి సీనియర్ మహిళా నేత సోమారపు లావణ్య**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టిపిసి ప్రభావిత ప్రాంతమైన మాతంగి కాలనీని లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు బిజెపి సీనియర్ మహిళ నాయకురాలు సోమారపు లావణ్య. ఈ మేరకు మంగళవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో తన డిమాండుని జిల్లా కలెక్టరుకు వినిపించారు. అత్యంత ప్రభావిత ప్రాంతమైన మాతంగి కాలనీని సురక్షిత ప్రాంతానికి తరలించి ఆర్ అండ్ ఆర్ ( రి అరేంజ్ అండ్ రిహాబిలిటేషన్ ) ప్యాకేజీ అందజేయాలి అని డిమాండ్ చేశారు. ఇబ్బందులను ఎదురు కుంటున్న ప్రభావిత కాలనీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. లేనియెడల తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం తెలిపారు.

# బిసిలకు అండగా ఉంటాను

**-ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**






**విజయవాడ, జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని హోటల్ ఐలపురం నందు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. మారేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ డిమాండ్ల కై సాధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, టీడీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ తాను మొదటి నుండి బిసి పక్షపాతినని, బీసీల సమస్యల పరిష్కార దిశగా జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్ల బిల్లుపై పవన్ కళ్యాణ్ తో చర్చిస్తామన్నారు. త్వరలోనే ఆర్ కృష్ణయ్య , బీద మస్తాన్ రావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కూటమి నేతల్లో ఉన్న బీసీ నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓబిసి డిమాండ్లను చర్చిద్దాం అని, బీసీల సమస్యల కొరకు ఆది నుండి పోరాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడిటోరియల్

## డిప్యూటీ సీఎం : సీనియర్లు వర్సెస్ జూనియర్లు!

టీడీపీ అంటేనే నాలుగు దశాబ్దాలు నిండిన పార్టీగా ఉంది. ఆ పార్టీలో ఈ రోజున ఉన్న మెజారిటీ ప్రముఖ నాయకుల సగటు వయసు ఆరు దశాబ్దాలు పై దాటి ఉంటుంది. పాతికేళ్ళ వయసులో రాజకీయాల్లోకి వచ్చిన వారంతా అన్న ఎన్టీఆర్ ప్రభంజనంలో ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయిపోయారు. అలా నాటి నుంచి నేటి వరకూ వారు పార్టీలో ప్రభుత్వంలో కీలకమైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు సీనియర్ నేతలు పెద్దగా లేని ప్రభుత్వం 2024లోనే ఏర్పాటు అయింది. టీడీపీ చరిత్రలో ఇది ఒక విశేషంగా చెప్పాల్సి ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం అనగానే కనిపించే మంత్రుల జాబితా పెద్దది. వారంతా దశాబ్దాలుగా జనాలకు పరిచయం అయిన వారే. ఇపుడు మాత్రం దాదాపుగా ఎనభై శాతం కొత్తవారితోనే నింపేశారు. దీంతో సీనియర్లకు అవకాశాలు ఒక్కసారిగా లేకుండా పోయాయి. నిజానికి చాలామంది సీనియర్లకు ఈ సారి చివరి చాన్స్ గా భావించిన నేపథ్యం ఉంది. తాము ఈసారి మంత్రులుగా అధికారంలో ఉంటూ తమ వారసులను వచ్చే ఎన్నికలకు తయారు చేసి సంతృప్తిగా రాజకీయ జీవితం ముగిద్దామని అనుకున్నారు. కానీ జరిగింది వేరుగా ఉండడంతో సీనియర్లు ఎవరూ నోరెత్తలేని పరిస్థితి ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది సీనియర్ల నుంచి మెల్లగా అసంతృప్తి అప్పుడప్పుడు వస్తోంది. ఆ మధ్యన కాకినాడ పోర్టు విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామక్రిష్ణుడు బహిరంగ లేఖ రాసి అలా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం అంటే ఆయనే ఆర్థిక మంత్రి అన్న ముద్ర ఉంది. ఈసారి ఆయనకు ఎమ్మెల్సీగా ఉన్నా చాన్స్ అయితే దక్కలేదు. ఇక అదే గోదావరి జిల్లాలకు చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి కూడా తన పొలిటికల్ కెరీర్ మొత్తంలో అతి తక్కువ సమయం మంత్రిగా చేసారు. ఆయనకు ఈసారి చాన్స్ వస్తే హ్యాపీగా రిటైర్ అయి ఉండేవారు. కానీ అది జరగలేదు దాంతో ఆయన కూడా కొంత ఇబ్బంది పడుతున్నారా అన్న చర్చ ఉంది. . ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు మాజీ మంత్రులకు కూడా మంత్రి పదవి దక్కలేదు. అందులో అయ్యన్నపాత్రుడికి స్పీకర్ ఇచ్చి రాజ్యాంగ పదవిని అప్పగించారు. మరో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు అయితే ఏ నామినేటెడ్ పదవీ దక్కలేదు అని అంటున్నారు. అలాగే మరో సీనియర్ ఉత్తరాంధ్ర నేత మాజీ మంత్రి కిమిడి కళా వెంకట రావుకు కూడా బిగ్ షాట్ అప్పటి మంత్రి అయిన బొత్స సత్యనారాయణను ఓడించినా కూడా మినిస్టర్ పోస్టు దక్కలేదు అన్న బాధ ఉంది అంటారు. ఇవన్నీ ఇలా ఉంటే పార్టీలో మూడు సార్లు పదవులు అనుభవించిన వారిని పక్కన పెట్టి కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని లోకేష్ పదే పదే అంటున్నారు. అది కూడా సీనియర్లకు కొంత ఇబ్బందిగా ఉంది అని అంటున్నారు. దీంతో తమ వారసులకు అయినా అవకాశాలు వస్తాయా అన్న ఆలోచనలతో కొంతమంది ఉంటే మరికొంతమంది మాత్రం తమ అభిప్రయాలను గట్టిగానే బయటకు చెబుతున్నారు. లేటెస్ట్ గా స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ సీఎం పదవి లోకేష్ కి ఇవ్వాలన్న దాని మీద మాట్లాడుతూ ఈ డిమాండ్ చేయడానికి పార్టీ నాయకులు ఎవరు అని ప్రశ్నించారు. రాజకీయ డిమాండ్లు చేస్తే పదవులు వస్తాయా అని ఆయన వ్యాఖ్యానించారు. లోకేష్ కి ఏ పదవి ఇవ్వాలో నిర్ణయించాల్సింది నాయకులు కాదని ప్రజలు అని అయ్యన్న వ్యాఖ్యానించడంతో అది కాస్తా వైరల్ అయింది. ఆయన వ్యాఖ్యలు అలా ఉండగానే మరో సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా ఇదే విషయం చెప్పారు. చంద్రబాబు సీఎం గా ఉన్నంత వరకూ మరో ఆలోచన కానీ మరొకరి విషయం కానీ చర్చకు రాదు అని అన్నారు. అంతటితో ఆయన ఆగకుండా డిప్యూటీ సీఎం అన్న ఆలోచన సరైనది కాదని అన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారని గుర్తు చేశారు. టీడీపీ కూటమి గెలుపునకు లోకేష్ కష్టపడి పనిచేశారని దానికి ప్రతిఫలంగా ఆయనకు ప్రభుత్వంలో మంత్రిగా సముచితమైన స్థానం దక్కిందని ఆయన గుర్తు చేశారు. టీడీపీ నాయకులు విషయాలు తెలుసుకోకుండా డిప్యూటీ సీఎం వాదన తీసుకుని రావడం కరెక్ట్ కాదని గోరంట్ల అన్నారు. మొత్తానికి చూస్తే టీడీపీలో జూనియర్ నేతలు అంతా లోకేష్ కి డిప్యూటీ సీఎం ఇవాలని కోరుతూ వస్తూంటే సీనియర్ నేతలు మాత్రం ఆ వాదనను పక్కన పెడుతున్నారు. లోకేష్ కి డిప్యూటీ సీఎం అన్నది ఇపుడు అంశం కానే కాదని వారు అనుభవపూర్వకంగా మాట్లాడుతున్నారు.

## రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

**ఇబ్రహీంపట్నం, జనవరి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):–** రైలు ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన కొండపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం కొండపల్లి రాజీవ్ నగర్ లో నివసిస్తున్న దగ్గుపాటి ఉపేంద్ర అలియాస్ ఉప్పలయ్య (37)కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం పనికి వెళ్లిన ఉపేంద్ర మంగళవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చేందుకు ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొంది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మ హితోక్తులు



మొక్కలాగ జీవితాన
మౌనంగా ఎదగాలి
చుక్కలాగ ప్రపంచాన
ఉన్నతంగా వెలగాలి
చిగురులాగ జనుల మధ్య
వినయంగా బ్రతకాలి
తరువులాగ పదిమందికి
గొప్పగా సాయపడాలి
గురువులాగ బుర్రలో
అజ్ఞానం దులపాలి
విజ్ఞాన జ్యోతి వెలిగించి
బ్రతుకు బాగు చేయాలి
మిత్రునిలాగ ఆపదలో
కొండలా అండ ఉండాలి
దండంలోని దారంలా
ఆధారం కావాలి
పాపలాగ చిరునవ్వులు
పువ్వులాగ రువ్వాలి
అధరాల గగనంలో
వెన్నెల్లా కురియాలి

**గద్వాల సోమన్న,**
9966414680

# సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేమని సి ఎమ్ చేతులెత్తేశారు

**● ఇది ప్రజలను మోసం చేయడం కదా అనే విషయాన్ని చంద్రబాబు , పవన్ చెప్పాలి.. ● హైదరాబాద్ అభివృద్ధి తనవల్లే అంటున్న చంద్రబాబు చార్మినార్ కూడా తనే నిర్మించానంటారు ● సూపర్ సిక్స్ అమలు చేయించే బాధ్యత నాదని పవన్ చెప్పాడు.. ఇప్పుడు పవన్ స్పందించాలి.. ● వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్**



**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు అంశంలో వైఫల్యం చెందారనిచంద్రబాబు పాలన సంక్షేమ పధకాల కోత.. పన్నుల మోత గా ఉందని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు తెదేపా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజాహిత పాలన పక్కదారి పడుతోందని రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు వదిలేసి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు చేపడుతున్నాడు. హెల్మెట్ లేకపోతే నూట ముప్పై ఐదు రూపాయలు కట్టించుకొంటున్నారు..విద్యుత్ చార్జీల పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు, చాలనాలు వసూళ్లు చేయడం సంపద సృష్టించడం అంటారా? తెలియకపోతే జగన్ దగ్గర చంద్రబాబు , పవన్ ట్యూషన్ చెప్పించుకోవాలని పోతిన ఎద్దేవా చేశారు.జగన్ సంక్షేమ పథకాల అమలులో సెంచరీ కొడితే... పవన, చంద్రబాబు డక్ ఔట్ అయ్యారన్నారు.ప్రజలు చంద్రబాబు, పవన్ మాయలో పడ్డారని పోతిన ఆవేదన వ్యక్తంచేశారు.దావోస్ లో చంద్రబాబు ని చూసి పారిశ్రామిక వ్యక్తలు పారిపోయారు..ఒక్క ఎమ్ ఓ యు కూడా చేసుకోలేదని పోతిన హేళన చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి లక్ష 78వేల కోట్లు ఎమ్ ఓ యు లు చేసుకొని పండగ చేసుకుంటున్నారు..40ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ని చూసి పారిశ్రామిక వేత్తలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.పవన్ దావోస్ పెట్టుబడులపై మాట్లాడాలి.. ఇది ప్రభుత్వ వైఫల్యం కదా?కర్నూల్ గ్రీన్ కో అత్భుతంగా వుందని చెప్పిన కంపెనీ జగన్ హయాంలో వొచ్చిందే...దావోస్ పర్యటన తరువాత చంద్రబాబు నాలిక మదటపడుతుంది..వినేవాళ్ళు ఉంటే చంద్రబాబు చార్మినార్ కట్టారని చెపుతారు.హైదరాబాద్ లో ఓ ఆర్ ఆర్ కట్టింది రాజశేఖర్ రెడ్డి, శంషాబాద్ లో విమానాశ్రయం కట్టింది రాజశేఖర్ రెడ్డి, సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకొని వొచ్చింది రాజశేఖర్ రెడ్డి.. 2014 నుండి 2019 వరకు టీడీపీ ఒక్క పని కూడా చేయలేదు.. ఒక్క శాశ్వత నిర్ణయం కూడా చెప్పట్టలేదు..అమరావతి కి ఔటర్ రింగ్ రోడ్ కట్టింది.. విజయవాడ వెస్ట్ బైపాస్ కట్టింది జగనే అమరావాతి లో తిరుపతి తరహా గుడి కట్టింది జగన్ హయాంలోనే..సింగపూర్ కంపెనీ కి అమరావతి నిర్ణయం గురించి మాట్లాడారు.. అమరావతి లో రిజిస్ట్రేషన్ చార్జీలు లేవని చంద్రబాబు చెపుతున్నారు..పేద మధ్యతరగతి వాళ్ళు సెంట్ భూమి కొనగలరా?పేదలు కొనే దగ్గర రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి.. పెట్టుబడి దారులు కొనే దగ్గర చార్జీలు తగ్గుతాయని పోతిన ఆవేదన వ్యక్తంచేశారు.పేదల ఇంట్లో , మహిళల కళ్లల్లో వెలుగులు జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే జరిగింది..చంద్రబాబు చెప్పినట్లు కేంద్రం నిధులు దారి మళ్ళితే పోలవరం పని పూర్తి అవుతుందా? అంటూ పోతిన ప్రశ్నించారు. ఏ పని చేయలేక.. ఏ పని చేతకాక గుడ్డ కాల్చి జగన్ పై వేసే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నాడు..ఉద్దానం సమస్య కు శాశ్వత పరిష్కరం చూపిన నేత జగన్.. ప్రాంతం చూడలేదు.. జగన్ సమస్య ను మాత్రమే చూశారని పోతిన స్పష్టం చేశారు.

# లీటర్ 50 పైసలు తో మొదలైన రూ 1200 కోట్ల టర్నోవర్ దాకా కృష్ణా మిల్క్ యూనియన్ ఆరు దశాబ్దాల విజయ గాథ

**● వజ్రోత్సవ ""విజయ""విహారానికి60 ఏళ్లు పూర్తిచేసుకున్న కృష్ణా మిల్క్ యూనియన్ ● ఫిబ్రవరి 11 నుంచి గ్రామాల్లో వేడుకలు ● బ్రోచర్ ఆవిష్కరణలో చైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడి**





**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణామిల్క్ యూనియన్ విజయవంతంగా 60 ఏళ్లు పూర్తి చేసుకుని వజోత్సవంజరుపుకొంటోందని యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుఆనందం వ్యక్తం చేశారు. పాలఫ్యాక్టరీలోని సమావేశపు హాల్లోసోమవారం పాలకవర్గం, అధికారులు.. వజ్రోత్సవ వేడుకల బ్రోచర్,పోస్టర్ను ఆవిష్కరించారు. క్షీరవిప్లవ పితామహుడు దివంగత డాక్టర్ కురియన్ సహకారంతో యూనిసెఫ్ ద్వారా ఎయిడెడ్ ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్ట్మంజూరైందని, 1965, ఫిబ్రవరి 11న లీటర్ పాలు 50 పైసలు తో ఈ యూనియన్కు తొలి అడుగుపడిందని, నాటి నుంచి ఆరు దశాబ్దాలుగా పాడి రైతుల అభివృద్ధికి,పాడి పరిశ్రమకు చిరునామాగా కృష్ణా యూనియన్ మారిందన్నారు.ఎందరో మహానుభావులు నిస్వార్థంగా సంస్థ ప్రగతికి కృషి చేశారన్నారు.ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు మాక్స్ చట్టంతో స్వయం ప్రతిపత్తికల్పించారని చెప్పారు. 1997 తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు,వేతనాలు సైతం సకాలంలో చెల్లించలేని పరిస్థితిలో ఉన్న యూనియన్ను ఆదుకోవడానికి అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నచంద్రబాబు చూపిన చొరవ మరువలేనిదన్నారు. కాగా, 60 ఏళ్ల కిందటపామర్రులో తొలి పాలసేకరణను 646 లీటర్లు, లీటరుకు 50 పైసలకొనుగోలుతో ప్రారంభించారని, ప్రస్తుతం 1,200 గ్రామాల్లో ఏటా 11 కోట్లలీటర్ల పాల సేకరణ, రూ.1,200 కోట్ల వార్షిక టర్నోవర్కు చేరుకున్నామనిచెప్పారు. రూ.200 కోట్ల మిగులు నిధులను సాధించగలిగిందన్నారు.లక్షా 50వేల మంది పాడి రైతుల కుటుంబ సంస్థగా, ఉపాధి కల్పించే వనరుగా కొనసాగుతోందని చెప్పారు. దేశంలోనే అత్యధిక పాలసేకరణ ధరఅందిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. ఐదేళ్లలో వార్షిక టర్నోవర్నురూ.570 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు పెంచుకోగలిగామని, ఇతర పాలసహకార సంస్థలకు భిన్నంగా ప్రతి నాలుగు నెలలకోసారి లాభాలనుపంచేలా రైతులకు బోనస్ అందజేస్తున్నామని చెప్పారు. 100కు పైగాప్రోడక్టులను అందిస్తున్నామన్నారు. సభ్యుడైన పాడిరైతు చనిపోతే.. క్షీరబంధు పథకం కింద రూ.50 వేల సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు 3 వేల కుటుంబాలను ఆదుకున్నామని పేర్కొన్నారు. సభ్యుల పిల్లలకు పెళ్లిళ్లు జరిగితే సంస్థ తరపున బంగారు కాయిన్ అందజేసే 'కల్యాణమస్తు' పథకాన్ని చేపట్టామని, 4 వేల జంటలకు అందించామని చలసాని తెలిపారు. పిల్లలకు ప్రతిభ పథకం, రైతులకు హెల్త్ కార్డులు, వైద్యశిబిరాల నిర్వహణ, గుండె శస్త్రచికిత్సలు వంటివి చేస్తున్నామన్నారు.నిరంతరం పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు 12 వెటర్నరీ అంబులెన్సులు కొనడంతో పాటు 40 మంది వరకూ వైద్య సిబ్బందిని ఏర్పాటుచేశామన్నారు. పశువులకు రూ. లక్ష బీమా సదుపాయం కల్పించామని,రాయితీపై పశుదాణా, ఆరోగ్యకరమైన పశు సంతానంలో మేలుజాతివృద్ధికి కృత్రిమ వీర్య పంపిణీ వంటి ఏర్పాట్లనూ సంస్థ చేపట్టిందన్నారు.ప్రతి లీటర్ పాలపైనా రూ.2 సంక్షేమం కోసమే ఖర్చుచేస్తున్నామన్నారు.దీర్ఘకాలంగా కన్సాలిడేటెడ్ వేతనంపై పనిచేస్తున్న 390 మంది ఉద్యోగులను ఈ ఐదేళ్లలో పర్మినెంట్ చేశామన్నారు.వైసీపీ కుటిల ప్రయత్నాలను వమ్ము చేస్తూ....కృష్ణా మిల్క్ యూనియన్ అంటే.. లక్షన్నర కుటుంబాల సమష్టి కృషిఅని, గత ప్రభుత్వం అమూల్ వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన సంస్థనుతెచ్చి, పోటీకి పెట్టి దెబ్బతీయాలని చూసినా.. సమష్టి కృషితో ఆ ప్రయత్నాలను వమ్ము చేయగలిగామన్నారు. ఎన్నో ఇబ్బందులు అధిగమించిసుమారు రూ.165 కోట్లతో వీరవల్లిలో నిర్మించిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కామధేను ప్లాంటును త్రిదిండి చినజీయర్స్వామి చేతులమీదుగా ప్రారంభించామన్నారు. ఈ విజయం కృష్ణా మిల్క్ యూనియన్ సభ్యులందరిదన్నారు. ఈ వజోత్సవాల్లో పాడిరైతు సంక్షేమం, వినియోగదారులసంతృప్తి, ఉద్యోగుల ప్రయోజనం.. అనే మూడు సూత్రాలను ముందుకుతీసుకెళ్లాలని ప్రతిన పూనుతున్నామని, ఫిబ్రవరి 11 నుంచి గ్రామాల్లోఘనంగా వేడుకలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎండీ కొల్లి ఈశ్వరబాబు, పలువురు డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన



**మచిలిపట్నం జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ ద్వారా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించిన కృష్ణా జిల్లా పోలీసులు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ ,చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోట వారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు ద్విచక్ర వాహనాలతో పాల్గొని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం ఎందుకు అవసరమో స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం నుండి బయటపడి రక్షించుకోవచ్చు అని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం ద్వారా రక్షణ పొందడం మాత్రమే కాకుండా, నూతన తరాలకు ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు.చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని, హెల్మెట్ వినియోగాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. రోడ్డు భద్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, పౌర సమాజానికి ఆదర్శంగా భావించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది బైక్లపై హెల్మెట్ వినియోగం మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు వివరించడంతో పాటు, ఈ చర్య ద్వారా కుటుంబాలను రక్షించుకోవడం ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేశారు.

# గ్రామ సర్పంచ్ లతో ఎస్సై సుమన్ సమావేశం



**కలువాయి జనవరి 28 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా కలువాయి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై సుమన్ అన్ని గ్రామాల సర్పంచ్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనందు అన్ని గ్రామాల ముఖ్య కూడలి నందు సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు గ్రామాల్లో ఉన్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచులు ఎస్ఐ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తెలుగు రాయపురం గ్రామం నందు రాత్రి సమయాల్లో జంతువుల కొరకు 11 కెవి ద్వారా కరెంటు ఏర్పాటు చేయడం వలన ఇబ్బంది కలుగుతుందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అలా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అతి వేగంగా బైక్ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి

**ద్విచక్ర వాహనదారుడికి లైసెన్స్ లేకపోవడం గమనార్హం**



**మచిలిపట్నం జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అతివేగంతో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందాడు. మృతి చెందిన వృద్ధుడు చందనపు రంగారావు ఆనందపేట కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సేకరించిన వివరాలు ప్రకారం రంగారావు అనే వ్యక్తి వృత్తిరీత్యా తాపీ మేస్త్రి రోజువారి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రెక్కాడితే కానీ డొక్కడే ఆర్థిక స్థితి ఆ కుటుంబానిది. రంగా రావే కుటుంబానికి జీవనాధారం. సోమవారం కూలి పనులు ముగించుకొని అనంతరం కూలి కోసం హౌసింగ్ బోర్డ్ లోని కాంట్రాక్టర్ ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు తీసుకుని వస్తుండగా ఆనందపేట సమీపంలో సుమారు 9 గంటల ప్రాంతంలో అతి వేగంగా నిజాంపేటకు చెందిన షేక్ పవన్ అనే యువకుడు ద్విచక్ర వాహనం తో వృద్ధుడును ఢీకొట్టడంతో కుప్పకూలి రోడ్డుపై పడి ఉన్నాడు. ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడుపుతూ వృద్ధుడిని ఢీ కొట్టిన అనంతరం వృద్ధుడు చనిపోయి ఉంటాడని భావించి పవన్ పరారీ చెందాడు. బైక్ నడుపుతున్న పవన్ కు కనీసం లైసెన్స్ కూడా లేకపోవడం, ద్విచక్ర వాహానానికి ఎటువంటి పేపర్లు లేకపోవడం గమనార్హం. స్థానికులు ద్విచక్ర వాహనం అతి వేగంగా ఢీకొట్టటమే వృద్ధుని మరణానికి కారణం అని, యువకుడు పూర్తిగా మద్యం సేవించి ఉన్నాడని వాపోయారు. అక్కడే ఉన్న కొందరు విగతజీవిగా పడి ఉన్న వృద్ధుడిని ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే వృద్ధుడు చనిపోయారని నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పవన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిలకలపూడి పోలీసులు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ



**మచిలిపట్నం జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లోని ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. గోదాముకు సీసీ టీవీ కెమెరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. తనిఖీలో ఎలక్షన్ డిటి యం.వి.శ్యామ్ నాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ ఉన్నారు.

## సుజనా చౌదరి ఆదేశాలతో ఉచితంగా మందుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పాల ఫ్యాక్టరీ సమీపంలోని 46 వ డివిజన్ కు చెందిన మంత్రి విజయలక్ష్మి కు 7000 వేల రూపాయల మందులను ఉచితంగా అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన విజయలక్ష్మి నరాల సంబంధిత వ్యాధికి గురై మందుల కొనుగోలుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని 46 వ డివిజన్ టిడిపి మాజీ కార్పొరేటర్ గుర్రంకొండ ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మందులను అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.సుజనా ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మంగళవారం ఎన్డీయే కార్యాలయంలో బాధితురాలి భర్త దుర్గారావుకు సుమారు 7000 రూపాయల మందులను ఉచితంగా అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీయే కూటమి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలు పాల్గొన్నారు.

## తోపుగుంట అగ్రహారంలో పశు ఆరోగ్య శిబిరం



**కలువాయి జనవరి 28 (వార్తాప్రభ)** కలువాయ మండలం తోపుగుంట అగ్రహారంలో డా.గంగాధర్ రావు ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 210 గేదలకు15 ఆవులకు మరియు 82 దూడలకి నట్టల నివారణ మందులను పంపిణి చేశారు.24 గర్భ కోశ వ్యాధులు ను చూడటం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రజాప్రతినిధులు ఓబయ్య విఏ హరీష్ ఏ హెచ్ ఏ లు జైపాల్ నరేష్ శ్రీనివాసులు శివయ్య పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ 2025లో ఎస్.ఆర్.జి.ఈ.సి విద్యార్ధిని ఘనత





**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య నేతృత్వంలోని యువజన వ్యవహారాల శాఖ జనవరి 10 నుండి 12వ తేదీవరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ కార్యక్రమం నిర్వహించింది. నేషనల్‌యూత్ ఫెస్టివల్ నుండి పునర్నించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం, యువ ఆవిష్కర్తలకు వికసిత్ భారత్ కోసంయువతను ఉత్తేజ పరిచే విధంగా వినూత్న ఆలోచనలను రాబట్టి దేశ పురోభివృద్ధికి దోహదం పరచడమే ఈ వేదికలక్ష్యంగా జరగడం గమనార్హం.కఠినమైన, బహుళ-దశల ప్రక్రియ ద్వారా జాతీయ స్థాయిలో 3,000 మందిని ఎంపిక చేయగా స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన ఆఖరి సంవత్సరం విద్యార్థినిమట్లపూడి గాయత్రి "టెక్ ఫర్ వికసిత్ భారత్" అనే అంశంపై తన వినూత్న ఆలోచనలను పారదర్శకంగా ప్రధాన మంత్రినరేంద్ర మోదీ కి వివరించడం విశేషం. గాయత్రి ప్రదర్శన వాస్తవిక ప్రపంచలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడంలోమరియు భారతదేశాన్ని వృద్ధి పథంలో నడిపించడంలో సాంకేతిక పరివర్తన, సామర్థ్యాన్ని పెంపొందించే విధంగాఉండడం గమనార్హం. గాయత్రి తన అనుభవాన్ని ఒక ప్రధాన మైలురాయిగా అభివర్ణించింది, ఆమె ఆవిష్కరణ మరియుశ్రేష్ఠత వైపు ఆమెను మరింత ప్రేరేపిస్తుంది.భారతదేశ పరివర్తనకు నాయకత్వం వహించేలా యువతను ప్రోత్సహిస్తూ ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన స్ఫూర్తిదాయకమైన కీలక ప్రసంగం ఈ కార్యక్రమంలో జరిగింది. ప్రత్యేకించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రిఅండ్ టీం, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తో కూడా సంభాషించారు, జాతీయ అభివృద్ధికిసంబంధించిన క్లిష్టమైన అంశాలు మరియు వినూత్న ఆలోచనలు చర్చించబడ్డాయి.వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ పది థీమాటిక్ ట్రాక్లలో ఆవిష్కరణ, సమగ్రత మరియు స్థిరత్వాన్ని నొక్కిచెప్పింది. శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని మట్లపూడి గాయత్రి ఆదర్శప్రాయంగా పాల్గొనడంభావి నాయకులను ప్రోత్సహించడంలో సంస్థ యొక్క నిబద్ధతకు తార్కాణంగా నిలిచింది.గాయత్రి సాధించిన విజయానికి, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అభినందనలు తెలియజేసారు. ఈకార్యక్రమమున వికసిత్ భారత్ కన్వీనర్ %డ% వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. కోదండరామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, వికాస భారత్ సమన్వయకర్త డాక్టర్ బి. మహేష్ బాబు, ఐ.టి. విభాగాధిపతి డాక్టర్ డి. ఎన్. వి. ఎస్. ఎల్. ఇందిరా,ఇతర శాఖల అధిపతులు అభినందనలు తెలియజేసారు. 2047వ సంవత్సరం కల్లా ఒక అభివృద్ధి చెందుతున్న దేశంగాఆవిర్భవించే దిశగా భారత దేశ ప్రయాణంలో యువతీ యువకులకు సాధికారత కల్పించడానికిగాను ప్రభుత్వంకట్టుబాటును ఈ కార్యక్రమం పునరుద్ఘాటించిందనే విషయాన్ని గాయత్రీ ప్రతిభ నిదర్శనమని కళాశాల యాజమాన్యం కొనియాడారు.

## తుమ్మలపాలెంలో సూర్య ఘర్ అవగాహన ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, జనవరి 23 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలో తుమ్మలపాలెం గ్రామంలో సూర్య ఘర్ పథకంపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పథకం ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జోష్న, గ్రామ సర్పంచ్ బొమ్మ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సరోజ బాయి, ఏటీఎం శోభన్ బాబు, సిసి దుర్గారావు, అంగన్వాడీ టీచర్స్, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన టిడిపి నాయకులు ఆండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి జనవరి 28 (వార్తా ప్రభ)** అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి నిధులు కేటాయించి అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, ఉండవల్లి లోని తన నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిరాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి ఐటి, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు కలసి వినతి పత్రం అందించి,నిధులు కేటాయించాలని కోరగా దానికి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్



**మచిలీపట్నం జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కాలంలో కృష్ణాజిల్లాలో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతుండటంతో పోలీసులు ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైమ్ పై దృష్టి సారించారు. చదువుతో సంబంధం లేకుండా అనేకమంది సైబర్ క్రైమ్ లో డబ్బులు పోగొట్టుకున్నారు. ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న కొంతమంది ముఠా సైబర్ క్రైమ్ లక్షల్లో డబ్బులు దోచుకుంటున్నారు. సైబర్ క్రైమ్ బారిన పడి అనేకమంది డబ్బులు పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా పోలీసులు కళాశాల విద్యార్థులకు ఆన్లైన్ మోసాల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మచిలీపట్నం చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నాభి మంగళవారం జిల్లా 45వ డివిజన్ ఈడేపల్లి ఆదిత్య కళాశాలలో విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పాల్పడుతున్న వ్యక్తులు నకిలీ మెయిల్స్ మెసేజ్ ల ద్వారా వ్యక్తిగత సమాచారం దొంగలిస్తున్నారని, సంబంధం లేని మెయిల్స్ కు స్పందించక వద్దని అన్నారు. ఫేక్ కాల్స్ ఎస్ఎంఎస్ లు ద్వారా బ్యాంకింగ్ సమాచారాన్ని పొంది స్టార్ట్ చేస్తున్నారని వాటి పై బ్యాంక్ ఆఫ్ ఎస్ఎంఎస్ లు పై అవగాహన ఉండాలన్నారు. అలానే సోషల్ మీడియా మోసాలు, సైబర్ , వర్క్ ఫ్రం హెూం జాబ్స్ అంటూ అనేక విధాలుగా మోసం చేస్తున్నారని విద్యార్థులు వీటిపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. స్మార్ట్ ఫోన్ వాడుతున్న వినియోగదారులు ఓటీపీలో ఎవరికి పంచవద్దని, సురక్షితమైన పాస్వర్డ్ లో ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు.

## హా.. హా.. ఇదీ ఒక జరిమానా...దీనికోసం హెల్మెట్ వాడాలా...

**● జరిమానా అంటే భయంలేదు...● ప్రాణాలు మీదా తీపిలేదు ● ఇంకా పూర్తిగా ద్విచక్ర వాహనాల చోదకుల్లో మార్పు రాదు ● విజయవాడ ట్రాఫిక్ పోలీసులు చెన్నై బాట పట్టాల్సిందేనా**

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాల చోదకులకు జరిమానా విధించడంలో చెన్నై బాట పట్టాల్సిందే...అన్నట్టు గా ఉంది నగరంలోని ద్విచక్ర వాహనాల చోదకుల తీరు. హా హా ఇదీ ఒక జరిమానా... దీనికోసం హెల్మెట్ వాడాలా అన్నట్టు గా ఉంది వారి నిర్లక్ష్యం. హెల్మెట్ లేకుంటే ట్రాఫిక్ పోలీసులు కేవలం రూ 135 జరిమానా విధిస్తున్నారు. ఆ ఓ సింగల్ బిర్యానీ విలువ అంతేగా అంటూ కామెంట్స్ చేస్తున్న యువకులు హెల్మెట్ వాడడం వల్ల ఎలాంటి ఉపయోగాలో గ్రహించలేక పోతున్నారు. డబ్బుకు విలువ లేకుండా పోయింది. కనీసం ప్రాణాల విలువ కూడా తెలియని మొండి తనమో మూర?త్వమో తెలియని పరిస్థితి చేరుకొన్నారు. జిగ్ జాగ్ డ్రైవింగ్, గంజాయి, మత్తు పదార్థాలు ప్రభావం వారి బరితెగింపు సాటి ప్రయాణికులకు దడ పుట్టిస్తోంది. పోలీసులు బేతాళ్ళుడ్ని వదలని భట్టి విక్రమార్కుడు కాగా హెల్మెట్ లేని ద్విచక్ర వాహన చోదకులను వెంటాడుతూనే వున్నారు. ఇంట్లో పెద్దలు , కళాశాల్లో లెక్చరర్స్,బంధవర్గాలు,సన్నిహితులు ఎంతమంది చెప్పినా సలహాలు పెడచెవిన పెడుతున్న యువకుల్లో మార్పు రావడంలేదు.ట్రాఫిక్ పోలీసులు జరిమానాల వల్ల పెద్దల్లో 80 శాతం మార్పు వచ్చిందని చెప్పొచ్చు. అందుకే విజయవాడలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని ద్విచక్ర వాహన చోదకులకు చెన్నయ్ పోలీసుల్లాగా రూ 1 వెయ్యి విధిస్తే అప్పటికైనా మార్పు వస్తుందేమో...ట్రాఫిక్ పోలీసులు మాత్రం కాపు కాసి నిర్విరామంగా హెల్మెట్ లేని వారికోసం స్పెషల్ డ్రైవ్ చేపడుతూనే వున్నారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు చిట్టినగర్ జంక్షన్ లో జరిమానా మేళా కార్యక్రమం నిర్వహించారు. మొత్తం మీద ట్రాఫిక్ పోలీసులు కేవలం రూ 135 చొప్పున ""పరిగ ఏరుకొన్నట్టు"" వసూలు చేసినా జరిమానా విధించినా ఆ సొమ్ము కొట్లకు చేరిందని





పోలీసులు రికార్డులు చెబుతున్నాయి. అదే జరిమానా ఒక్కొక్కరికి రూ 1 వెయ్యి చొప్పున విధిస్తే ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులకు ఇవ్వాల్సిన చట్టబద్ధత బకాయిలు కొంతమేరకు సర్దుబాటు చేయవచ్చు. ఇదిలా వుండగా చిట్టినగర్ లో కాపు కాసి జరిమానా విధించే కార్యక్రమంలో భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ ఎస్ ఐ ఆంజనేయులు, కానిస్టేబుళ్ళు వి వీరబాబు, దుర్గా ప్రసాద్,అనిల్, రాంప్రసాద్,సచివాలయం మహిళా పోలీసులు (ఎమ్ ఎస్ కే) కే అనూష రాణి, ఏ వి వి నాగమణి,పి సునీత తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్కు నిరాటంకంగా 1700 క్యుసెక్కులు సాగర్ నీరు సరఫరా చేయాలి

**● 3వ జోన్లో 2.11 లక్షల ఎకరాల్లో సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించాలి ● రామచంద్రాపురం 117వ కి.మీ. రెగ్యులేటర్ దగ్గర నీటి విడుదలను పరిశీలించిన..... నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్,డి.సి.అధ్యక్షులు**





**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ పరిధిలోని 3వ జోన్లో సాగునీరు రాక ఆయకట్టులో తీవ్రమైన సాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎన్.టి.ఆర్. జిల్లా, విస్సన్నపేట మండలం, రామచంద్రాపురం 117వ కి.మీ. రెగ్యులేటర్ దగ్గర పైనుంచి వస్తున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎడమ కాలువ విస్సన్నపేట సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మొహిద్దీన్, నూజివీడు ఎన్.ఎస్.పి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సంతోష్ మరియు ప్రాజెక్టు కమిటీ 2, 3 జోన్ల పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో పైనుంచి 800 క్యూసెక్కులు సాగునీరు రావటం గమనించి అనంతరం విస్సన్నపేట మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోవటంవల్ల సాగునీటి రంగంపై దాని ప్రభావం అధికంగా ఉందని, ఎడమ కాలువ 2, 3 జోన్లకు తెలంగాణా నుండి 32.25 టి.ఎం.సి.లు సాగర్ జలాలు రావలసి వుండగా ఇప్పటివరకు 11 టి.ఎం.సి.లు మాత్రమే విడుదలయ్యాయని, గత 5 సంవత్సరాల వై.సి.పి. విధ్వంస పాలనలో సాగర్ కాలువలు అజమాయిషీ గాలికి వదిలేయటం వల్ల సాగర్ కాలువలకు అనేక పనులు చేపట్టవలసి వున్నదని తక్షణం అందుకు అవసరమైన ఎస్టిమేట్లను తయారుచేయించాలని అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్లో తిరువూరు, నూజివీడు, గన్నవరం, దెందులూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాలలోని 2.11 లక్షల ఎకరాల ఆయకట్టులో రైతులు మిర్చి, పొగాకు, పత్తి, మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర తదితర ఆరుతడి పంటలు సాగుచేశారని, 3వ జోను కృష్ణానదీ యాజమాన్య బోర్డు గత డిసెంబరులో 12 టి. ఎం.సి.ల సాగునీటిని విడుదల చేయమని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తే ఇంతవరకు 2టి.ఎం.సి.లు మాత్రమే రోజుకు కేవలం అరకొరగా 600 నుంచి 800 క్యుసెక్కులు మాత్రమే ఇస్తున్నారని, దీనివలన 3వ జోన్లో ప్రధాన కాలువలుగా వున్న నూజివీడు బ్రాంచి కాలువ, మైలవరం బ్రాంచి కాలువ వాటి క్రింద వున్న వివిధ మేజర్లు, వేంపాడు మేజరు, జమలాపురం మేజరులోని ఆయకట్టుకు కనీసం నీరు అందలేదని 3వ జోన్లో సాగునీటి ఎద్దడి దృష్ట్యా ఎడమ కాలువ ఆంధ్రప్రదేశ్ బోర్డరు 101 కి.మీ.కు నిరాటంకంగా 1700 క్యుసెక్కులు సరఫరా చేయాలని, తెలంగాణ ఎన్.ఎస్.పి. అధికారులను కోరుతూ, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులకు సూచించారు. 2, 3 రోజుల్లో ప్రాజెక్టు కమిటీ తరపున ఒక ప్రతినిధి బృందం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం చీఫ్ ఇంజనీరులను కలిసి సాగర్ నీటి విడుదల పరిమాణాన్ని పెంచటానికి కృషి చేస్తామని తెలియజేశారు. అట్లాగే పైనుంచి వస్తున్న సాగర్ జలాలను ప్రతి బ్రాంచి కాలువలలోను, మేజర్ ను డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, ఎన్.ఎస్.పి. అధికారులతో సమన్వయంగా ఉండి నీటి వృధాను అరికట్టి చివరి ప్రాంతానికి తీసుకువెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 3వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు దేవినేని సత్యనారాయణ, రాపర్ల బాలకృష్ణ, కాపా రాంబాబు, ఇనుగంటి శోభన్ బాబు, కొల్లి వెంకట శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి వెంకటస్వామి, కటారి కోటేశ్వరరావు, 2వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు గంధ్ర ప్రసాద్, కానూరి హనుమంతరావు, విస్సన్నపేట, మైలవరం, నూజివీడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.రామదాసు, వి. సీతారామప్రభు, కె. సీతారావమ్మ, నీటి సంఘాల అధ్యక్షులు జంగా చెంచురెడ్డి, కవులూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):-** విద్యుత్ పొదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సూర్యఘర్ ప్రధానమంత్రి యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎండిఓ సునీత శర్మ, విద్యుత్ శాఖ మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్ బిజిలీ యోజన పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పథకం ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై అవ గాహన కల్పించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో విజయవాడ విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ నళినీ ఆశాలత, బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి,కార్యదర్శి మౌనిక, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**ఇబ్రహీంపట్నం జనవరి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):-**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ప్రముఖ సంస్థలు సిగ్మా - 9, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో సోమవారం నాడు క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించారు. ఇంటర్వ్యూలకు వివిధ కళాశాల నుండి డిగ్రీ పూర్తయి మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 150 పైగా పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు వివిధ దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు కంపెనీ ప్రతినిధులు. వీటిలో ఎంపికైన విద్యార్థులకు సంస్థలో వ్యక్తిగత ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలు విద్యార్థులను ప్రోత్సహించే విధంగా కళాశాలలోనే ఉద్యోగాల కొరకు ఎంపికలు నిర్వహించడం శుభపరిణామం అని, విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి ఎంపికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సిగ్మా- 9 చైర్పర్సన్ కంచన్ ఠాకూర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొని ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ కోలా విజయ రాజరాజేశ్వరి, దొంతు సుస్మిత పర్యవేక్షించారు.

## నాయీబ్రాహ్మణుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం - ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఎపి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారమహోత్సవం**

**ఛైర్మన్ రుద్ర కోటి , డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్**



**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎపి నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ఆ సంస్థ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రుద్రకోటి సదాశివం ,డైరెక్టర్ సురవరపు నాగరాజు లకు శుభాకాంక్షలు తెలపటంతో పాటు ఎంపి కేశినేని శివనాథ్ వారిని శాలువాతో సత్కరించారు. అలాగే డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామిక వేత్త టిటిడి బోర్డ్ మెంబర్ శాంతరామ్ ను కూడా ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు.అనంతరం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం ఎంపి కేశినేని శివనాథ్ ను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి అండగా వుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గన్నే ప్రసాద్, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జనం లేక వెలవెల బోతున్న క్యాంపు కార్యాలయం.

● దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే ● ఉనికి కాపాడు కోవడం కోసమే పర్యటనలు ● కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి,జనవరి28(వార్తాప్రభ):** ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో జనాలు లేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెలవెల బోతోందని, దిక్కుతోచని స్థితిలో ఏం చెయ్యాలో అర్థం కాక తన ఉనికిని కాపాడుకోవటం కోసమే "నేను ఉన్నాను, ఎక్కడా పోలేదు" అని చెప్పకనే చెబుతూ స్మశానాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటనలు చేస్తున్నాడని ఆయనపై కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో లేదు లేదు గత ఐదు ఏళ్లలో స్మశానవాటికలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ఎందుకు పునుకోలేదని, ఇప్పుడు కొత్తగా ఓల్డ్ బోయిన్పల్లి, బాలానగర్ డివిజన్ లలో స్మశానాలు తిరుగుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యని అభివృధి, ఇప్పుడు తిరుగుతూ అక్కడ అభివృద్ధి ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేస్తలేదని దుమ్మెత్తి పోయడం ఒక్కటే పనిగా ఎమ్మెల్యే పెట్టుకున్నాడని అన్నారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లోని అద్దె భవనంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీగా ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించలేకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనంగా ఉందన్నారు. చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే భూతద్దంలో చూపిస్తూ అధికారులపై నోరు పారేసుకుంటున్నాడని పేర్కొన్నారు. తన మాట అధికారులు ఎవరూ వినడం లేదని స్మశానాల పేరుతో అధికారులను ఎమ్మెల్యే వెంట తిప్పుకునే ప్రయత్నమే చేస్తున్నాడు తప్ప తన పర్యటనతో ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. స్మశానాలలో తిరుగుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నా

● గన్నవరం నియోజవర్గంలో సూపర్ సిక్స్ ను దశలవారీగా అమలు చేస్తున్నా
● నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలి ● మల్లవల్లి పారిశ్రామికవాడ రాష్ట్రానికే తలమానికం ● గన్నవరం రోటరీ క్లబ్ లో జరిగిన జాబ్ మేళాలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం, జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ముందు చెప్పిన విధంగా నియోజకవర్గంలోని 15000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానన్నా హామీని నిలబెట్టుకుంటున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం గన్నవరం రోటరీ క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను ఆయన ప్రారంభించారు. ఈ మేళా లో పాల్గొనేందుకు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమర్ రాజా గ్రూప్ 1000 ఉద్యోగాలు, ఏం గ్రూప్ 100 ఉద్యోగాలు



ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. ఇంటర్వ్యూ లో అర్హత సాధించి ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామకపత్రాలు అంద చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం జాబ్ మేళా నిర్వహించి 1535 మందికి నాన్ ఐటీ, 72 మందికి ఐటీ ఉద్యోగాలు కల్పించానని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పిన విధం గా 15000 మందికి ఉద్యోగాలు కల్పిస్తాను అని మాట ఇచ్చానని అదే మాట ప్రకారం పని చేస్తున్నాని చెప్పారు. సూపర్ సిక్స్ లో భాగం గా గన్నవరం నియోజకవర్గానికి ఇచ్చిన హామీల్లో ఒక హామీ అయిన మల్లవల్లి హామీ నీ ఇప్పటికే అమలు చేశా అని భావిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమలు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాని దాదాపు 420 కంపెనీలు మల్లవల్లి కి రానున్నాయని వెల్లడించారు. మల్లవల్లి పారిశ్రామికవాడ రాష్ట్రానికి తలమానికం కానుందని చెప్పారు. కెడిసిసి బ్యాంక్ చరిత్ర లో నాకు ఎప్పటికీ ఒక పేజీ ఉంటుందన్నారు. గత పాలకుల పాలన శాపం కారణంగా రాష్ట్రం అభివృద్ధి లో వెనకపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రహ్మ లింగయ్య చెరువు లో మట్టి తవ్విన పాపం ఊరికే పోదని హెచ్చరించారు. పోలవరం కెనాల్ ను ఏలూరు క్యానల్ కు అనుసందం చేస్తానని ఏలూరు కెనాల్ పై పై వంతెనలు నిర్మిస్తా అని హామీ ఇచ్చానని ఇచ్చిన హామీలకు అనుగుణంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న గన్నవరం నియోజకవర్గం లో అతిథి గృహం, కానీ కాన్ఫరెన్స్ హాల్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత శాసనసభ్యుడు తన కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నీ కూడా బాగుచేయలేకపోయాడని విమర్శించారు. నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తా అని హామీ ఇచ్చానని అన్ని హామీలు అమలు చేస్తానని స్పష్టం చేశారు. అశోక్ లే లాండ్ ను వెనక్కి తీసుకువచ్చింది తానే అని వెల్లడించారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయటమే తన అజెండా అని ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**వి ఎమ్ సి జోనల్ కమిషనర్ రమ్య కీర్తన**





**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కమిషనర్ రమ్య కీర్తన పిలుపుని చ్చారు. మంగళవారం పశ్చిమ లోని ఎన్డీయే కార్యాలయం నుంచి స్వాతి థియేటర్ వరకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన ర్యాలిని నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ట్రాఫిక్ పోలీసులు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన సి ఓ లు, ఆర్పీలు, సచివాలయాల , మరియు శానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలందరూ కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ పునారు. జోనల్ కమిషనర్ రమ్య కీర్తన మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న విద్యుత్ బిల్లులతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇంటి పైకప్పుపై రాయితీతో కూడిన సోలార్ ప్యానళ్ళను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉచిత విద్యుత్తును పొందవచ్చు అన్నారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లును అదా చేయడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గృహ వినియోగదారులందరూ సబ్సిడీతో కూడిన ఈ సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని అందించాలన్నారు. దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలకు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిందని కనెక్షన్ కొరకు సూర్య ఘర్ వెబ్ సైట్ లో సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఈ పథకం గురించి సందేహాలు ఉంటే సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రబోస్, ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, శానిటేషన్ సూపర్ వైజర్ శివరామ ప్రసాద్, కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు , గుడివాడ నరేంద్ర రాఘవ, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, కూటమి నేతలు దాడి అప్పారావు, రెడ్డిపల్లి రాజు,ఆవ్వారు బుల్లబ్బాయి, పగడాల కృష్ణ, పైలా సురేష్, కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, దాడి మురళి, రౌతు రమ్య ప్రియ,బొల్లెపల్లి కోటేశ్వరరావు, వేంపలి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులం మేము మందుబాబులం జరిమానాలు జైలు శిక్షలు లెక్కచేయం

**ఓ తెలుగు సినిమా లో కోట శ్రీనివాసరావు పాట గుర్తు చేస్తున్న తాగుబోతులు**
**మద్యం సేవించి వాహనాలు నడిపిన 64 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం**

**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మందుబాబులం మేము మందుబాబులం అంటూ ఓ తెలుగు సినిమా లో కోట శ్రీనివాసరావు స్వయంగా పాడిన పాటను నరనరాన జీర్ణించుకోన్న కొందరు తాగుబోతులు తమ పంథా మార్చుకో వడంలేదు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిరంతరం నిర్వహిస్తున్నా.. కోర్టు వారు జైలుశిక్ష లు జరిమానాలు విధిస్తున్నా వారి ధోరణిని లో మార్పు రావడంలేదు. విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం తెలిసిందే. మంగళవారం 1వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 64 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లు వెంకటేశ్వర శర్మ, లెనిన్ బాబు లు మొత్తం 64 మంది మద్యం ప్రియుల్లో 11 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 53 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేశారు.

# అయ్యో... కొండపల్లి...!

● కొండపల్లి మున్సిపాలిటీ చిక్కుముడి ఇక వీడనట్లేనా.....? ● మిగిలిన సంవత్సరం కూడా అనాధేగా మిలాల్సిందేనా...? ● ఆవిరవుతున్న ఆశలు...!!
● తీరని మున్సిపాలిటీ ప్రజల కష్టాలు....




**ఇబ్రహీంపట్నం జనవరి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మూడున్నర సంవత్సరాలు లు క్రితం గత ప్రభుత్వం లో వున్నప్పుడు ఆనాడు కొండపల్లి మునిసిపాలిటీ కి ఎన్నికలు జరిగి అనూహ ఫలితాల నడుమ కొన్ని సాంకేతిక కారణాల వలన ఆనాటి ప్రభుత్వం కోర్టు ను ఆశ్రయించి చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక ను ఫలితం జరగలేదు. ఆనాటి నుండి పాలకవర్గం లేని అనాథ మునిసిపాలిటీగా కొండపల్లి మునిసిపాలిటీ మిగిలిపోయింది. సుమారుగా 80 వేల జనాభా కలిగిన ఈ కొండపల్లి ఇబ్రహీంపట్నం లలో పూర్తి గా అభివృద్ధి కుంటు పడింది. గెలిచిన కూడా కౌన్సిలర్లు ఏమి చేయలేని నిస్సహాయా పరిస్థితి లో ఉండటం మన దురదృష్టం. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని రాష్ట్రంలో ఖాళీగా వున్న మునిసిపల్ పదవుల ఎంపికకు వచ్చే నెల 3 వ తేదీ లోపల పూర్తి చేయాలనీ నోటిఫికేషన్ జారీ చేసిన ఆ నోటీఫికేషన్ లో మన కొండపల్లి గురించి ప్రస్తావన రాలేదు. అంటే ఇప్పటిలో మన మునిసిపాలిటీ ఎన్నిక జరగదు అని తేలిపోయింది. వెంటనే దీనిపై పూర్తి అవగహన కలిగి వున్న స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏమైనా టెక్నీకల్ ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరింప చేసి అభివృద్ధి కుంటుపడిన కొండపల్లి మునిసిపాలిటిని కాపాడాలని కొండపల్లి ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ

**ఈ ర్యాలీ ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్ వి రాజశేఖర బాబు**





**విజయవాడ పశ్చిమ జనవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, మరియు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు, ఆటో, లారీ మరియు ఆర్.టి.సి. డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జరుపుకొనుచున్నామని నగర సి పి అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు రోడ్ సేఫ్టీ మరియు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగమోతు రాజా ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నుండి బందర్ రోడ్డు లోని పి.డబ్ల్యు.డి గ్రౌండ్ వరకు సుమారు 200 మందితో రోడ్ సేఫ్టీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..... హైకోర్టు ఆదేశాల మేరకు మార్చ్ ఒకటి నుంచి జరిమానాలు మారతాయి. హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ ,త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ లాంటి విషయాలలో జరిమానా పెరగటమే కాక జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయి. హైకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం. రవాణా శాఖ నిర్వహిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా పోలీస్ మరియు రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని నిబంధన కఠినంగా అమలు చేస్తాం. ప్రస్తుతం నగరంలో 84 శాతం వాహనదారులు హెల్మెట్ వాడుతున్నారు. అస్త్రం అనే ఆర్ట్ ఫీషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్ వేర్ ద్వారా ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం. ఫ్లెక్సీలు అవగాహన ర్యాలీలు ఇతర కళారూపాల ద్వారా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదు. ఇంటి పెద్దదిక్కును కోల్పోతే ఆ నరకం వేరేగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవు, మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటాం. నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు. జరిమానాలు, కేసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా, వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వెంట తెచ్చుకుని పోలీసులు కనిపిస్తే ధరించడం, లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలించుకోవడం జరుగుతోందన్నారు. హెల్మెట్ ధరించకపోవటంతో ద్విచక్ర వాహన దారులు మృత్యువాత పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తో పాటు, ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు , ఏ డి సి పి ఏ. వి. ఎల్ ప్రసన్నకుమార్ , రవాణా శాఖ అధికారులు, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మెంబర్స్ మరియు ఎన్ సి.సి విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 వరకు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపాలిటీకి పాలకవర్గం ఏర్పాటు చేయాలి

**ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలి**
**జిల్లా కలెక్టర్ కు డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్ వినతి పత్రం**



**ఇబ్రహీంపట్నం జనవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):-** సమస్యల వలయంలో ఉన్న కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చందాలంటే వెంటనే పాలకవర్గం ఎన్నిక జరగాలని, అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ శా కు వినతి పత్రం అందజేశారు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్. మంగళవారం నాడు కలెక్టర్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మూడున్నర సం లు క్రితం కొండపల్లి మునిసిపాలిటీ కి ఎన్నికలు జరుగగా కొన్ని సాంకేతిక కారణాల వలన ఆనాటి ప్రభుత్వం కోర్టు ను ఆశ్రయించి చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక నిలిచిపోయింది. నాటి నుండి పాలకవర్గం లేని అనాథ మునిసిపాలిటీగా కొండపల్లి మునిసిపాలిటీ మిగిలిపోయిందని,సుమారు 80 వేల జనాభా కలిగిన ఈ కొండపల్లి ఇబ్రహీంపట్నం లలో పూర్తి గా అభివృద్ధి కుంటు పడింది. కానీ ఇక్కడ వున్న ప్రజాప్రతినిధులు ఏమి చేయలేని నిస్సహాయా పరిస్థితి లో ఉండటం మన దురదృష్టం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని రాష్ట్రం లో ఎన్నిక జరగని కార్పొరేషన్ మరియు మునిసిపాలిటీ లలో ఖాళీగా వున్న మునిసిపల్ పదవుల ఎంపికకు వచ్చే నెల 3 వ తేదీ లోపల పూర్తి చేయాలనీ నోటిఫికేషన్ జారీ చేసిన,ఆ నోటీఫికేషన్ లో మన కొండపల్లి గురించి ప్రస్తావన లేకపోవటం బాధాకరమన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా కొండపల్లి ప్రజలు ప్రధాన రహదారిని విస్తరింపజేచి వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని ఈ ప్రాంత ప్రజల తరుపున ప్రభత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

**కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి**
**-వినతి పత్రాలు అందించిన "కూకట్ పల్లి ప్రెస్ క్లబ్"**







**కూకట్ పల్లి,జనవరి28(వార్తాప్రభ):** జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు రాజకీయ పార్టీల నేతలకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను,అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు : గాంధీ** సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మంచి పరిణామం: మాధవరం కృష్ణారావు** కూకట్పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణామమని కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చ కుండా ఉండేందుకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని చెప్పారు.

**అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్** కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు. ఇప్పటినుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కె దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు,నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్,చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు,రాజు యాదవ్, సోమిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సాగునీరు రైతన్నలకు అందిస్తాం

● నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు



**విస్సన్నపేట,జనవరి 28 (వార్తాప్రభ) :** నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు నిరాటంకంగా 1700 క్యుసెక్కులు సాగర్ నీరు సరఫరా చేయాలి అని 3వ జోన్లో 2.11 లక్షల ఎకరాల్లో సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించేందుకు సాగునీరు కొరకు తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడతామని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీర బాబు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ పరిధిలోని 3వ జోన్ లో సాగునీరు రాక ఆయకట్టులో తీవ్రమైన సాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో మంగళవారం ఉదయం రామచంద్రాపురం 117వ కి.మీ. రెగ్యులేటర్ దగ్గర పైనుంచి వస్తున్న సాగర్ జలాలను పరిశీలించారు. వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎడమ కాలువ విస్సన్నపేట సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మొహిద్దీన్, నూజివీడు ఎన్.ఎస్.పి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సంతోష్ మరియు ప్రాజెక్టు కమిటీ 2, 3 జోన్ల పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నారు.ఆ సమయంలో పైనుంచి 800 క్యుసెక్కులు సాగునీరు రావటం గమనించి ఆ సందర్భంగా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోవటంవల్ల సాగునీటి రంగంపై దాని ప్రభావం అధికంగా ఉందని, ఎడమ కాలువ 2, 3 జోన్లకు తెలంగాణా నుండి 32.25 టి.ఎం.సి.లు సాగర్ జలాలు రావలసి వుండగా ఇప్పటివరకు 11 టి.ఎం.సి.లు మాత్రమే విడుదలయ్యాయని, గత 5 సంవత్సరాల వై.సి.పి. విధ్వంస పాలనలో సాగర్ కాలువలు అజమాయిషీ గాలికి వదిలేయటం వల్ల సాగర్ కాలువలకు అనేక పనులు చేపట్టవలసి వున్నదని తక్షణం అందుకు అవసరమైన ఎస్టిమేట్లను తయారుచేయించాలని అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్లో తిరువూరు, నూజివీడు, గన్నవరం, దెందులూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాలలోని 2.11 లక్షల ఎకరాల ఆయకట్టులో రైతులు మిర్చి, పొగాకు, పత్తి, మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర తదితర ఆరుతడి పంటలు సాగుచేశారని, 3వ జోను కృష్ణానదీ యాజమాన్య బోర్డు గత డిసెంబరులో 12 టి. ఎం.సి.ల సాగునీటిని విడుదల చేయమని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తే ఇంతవరకు 2టి.ఎం.సి.లు మాత్రమే రోజుకు కేవలం అరకొరగా 600 నుంచి 800 క్యుసెక్కులు మాత్రమే ఇస్తున్నారని, దీనివలన 3వ జోన్లో ప్రధాన కాలువలుగా వున్న నూజివీడు బ్రాంచి కాలువ, మైలవరం బ్రాంచి కాలువ వాటి క్రింద వున్న వివిధ మేజర్లు, వేంపాడు మేజరు, జమలాపురం మేజరులోని ఆయకట్టుకు కనీసం నీరు అందలేదని 3వ జోన్ ల సాగునీటి ఎద్దడి దృష్ట్యా ఎడమ కాలువ ఆంధ్రప్రదేశ్ బోర్డరు 101 కి.మీ.కు నిరాటంకంగా 1700 క్యుసెక్కులు సరఫరా చేయాలని, తెలంగాణ ఎన్.ఎస్.పి. అధికారులను కోరుతూ, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులకు చెప్పారు. 2, 3 రోజుల్లో ప్రాజెక్టు కమిటీ తరఫున ఒక ప్రతినిధి బృందం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం చీఫ్ ఇంజనీరులను కలిసి సాగర్ నీటి విడుదల పరిమాణాన్ని పెంచటానికి కృషి చేస్తామని తెలియజేశారు. పైనుంచి వస్తున్న సాగర్ జలాలను ప్రతి బ్రాంచి కాలువలోను, మేజర్ ను డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, ఎన్.ఎస్.పి. అధికారులతో సమన్వయంగా ఉండి నీటి వృధాను అరికట్టి చివరి ప్రాంతానికి తీసుకువెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు దేవినేని సత్యనారాయణ, రాపర్ల బాలకృష్ణ, కాపా రాంబాబు, ఇనుగంటి శోభన్ బాబు, కొల్లి వెంకట శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి వెంకటస్వామి, కటారి కోటేశ్వరరావు, 2వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు గంధ్ర ప్రసాద్, కానూరి హనుమంతరావు, విస్సన్నపేట, మైలవరం, నూజివీడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.రామదాసు, వి. సీతారామప్రభు, కె. సీతారావమ్మ, నీటి సంఘాల అధ్యక్షులు జంగా చెంచురెడ్డి, కవులూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వేద పండితులతో నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు



**కిర్లంపూడి,జనవరి 28 (వార్తాప్రభ) :** కిర్లంపూడిలో శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి వారి ఆలయంలో బాధంపూడి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులతో నందీశ్వరుడికి ప్రత్యేక పూజలతో విభూదాభిషేకం, చందన అభిషేకం,పంచామృతాలతో వివిధ పళ్ళరసాలతో నందీశ్వర స్వామివారికి అభిషేకము అంగరంగ వైభవంగా జరిగినది..స్వామివారి ఈ అభిషేక కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి ..ముద్రగడ పద్మనాభం తనయుడు యువ నాయకుడు మన ముద్రగడ గిరిబాబు కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి కిర్లంపూడిచిల్లంగి జగపతినగరం, గ్రామాలభక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దలు స్వామివారిని అభిషేకం లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ విద్యార్థులకు వితరణ..



**హైదరాబాద్,జనవరి 28 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, పేదల బస్తీ అయిన ఆలిండ్ ఎదురుగా గోపి నగర్ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు నోట్ బుక్స్ పెన్ను పెన్సిల్ ప్రముఖ బిల్డర్ కృష్ణ రావు, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఫౌండర్ పేరయిన ఆర్మీ సాయన్న ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ పంచడం జరిగింది. శేరిలింగంపల్లి బిసి ఉపాధ్యక్షులు డాక్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జంగం గౌడ్ పాల్గొన్నారు. బిల్డర్ కృష్ణ రావు, అధ్యక్షులు బేరీ రామచందర్ యాదవ్ గోపి నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించి విద్యార్థుల కొరకు పాటుపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కృష్ణారావు గారు తన సందేశంలో ప్రతి ఒక్కరు ధనవంతులు పేద పిల్లలకు విద్య వైద్యం గురించి సహాయ పడాలని చదువు జీవితానికి ముఖ్య అవసరమని పిల్లలు కూడా కష్టపడి చదవాలని గురువులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కూడా తమ సేవలను అందించి సామాజిక న్యాయంలో భాగంగా పేదలకు ఆదుకోవాలని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకొని పైకి రావాలని పేద కుటుంబాలకు ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అత్యవసరమని ఇందులో పాఠశాల నుండి కాలేజీ వరకు ఉన్న చదువును అభ్యసిస్తేనే అభివృద్ధి చెందుతారని అదేవిధంగా తల్లిదండ్రులు కూలీ లాలీ చేసుకొని అయినా రిక్షాలు నడిపించై నా ఆటోరిక్షాలు నడిపించైనా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కాలేజీల్లో హాస్టల్లో తప్పక చదివించాలని బేరి రామచందర్ పేరెంట్స్ ను కోరడం జరిగింది ఇల్లు కట్టటానికి బేస్ మెంట్ ఎంత ముఖ్యమో ప్రాథమిక పాఠశాల చదువు కూడా అంతే ముఖ్యం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తప్పనిసరిగా ప్రతి పేద పిల్లలు బాలబాలికలు అందరూ చదవాలని ఆ తర్వాత తల్లిదండ్రుల సహకారంతో కాలేజీ చదువులు కూడా చదవాలని ఉద్బోధించారు ముఖ్యంగా గౌరవనీయులు ఉపాధ్యాయులు ముఖ్య గౌరవనీయులైన ప్రధానోపాధ్యాయుల బాధ్యత పిల్లలకు వచ్చారా.. పోయారన్ని అనుకోకుండా ముందు జీవితంలో గుర్తుంచుకునే లాగా మీ పాఠాలను నమస్కరించే లాగా వారిని చదివించి ప్రయోజకులుగా చేసి సమాజంలో మీ పేరు నిలబెట్టేట్లు బాధ్యతగా చదివించాలని ప్రార్థించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదలకు, నిరుపేదలకు విద్య వైద్యం ఉపాధి తప్పనిసరి కాబట్టి ప్రభుత్వాలు పేదలు ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్నారు. దయచేసి వీళ్లకు ఉపాధి కల్పిస్తే కొంతవరకు బ్రతకగలుగుతారు ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన పథకాలు అమలు జరగటం లేదు కనీసం పిల్లలకు బాత్రూం లేని స్కూల్ ఎన్నో ఉన్నాయి దయచేసి ప్రభుత్వం బాధ్యతగా ఈ పనులు చేయించాలని గోపి నగర్ స్కూల్ ద్వారా ప్రభుత్వానికి అభ్యర్థించడం జరిగింది. సమాజంలో కృష్ణారావు వంటి ధనవంతులు కూడా వాళ్ళ దయతో పేదలకు కొంత సాయం చేస్తున్నందుకు కృష్ణారావు గారికి ధనవంతుల దయాగుణానికి అభివందనాలు తెలియజేశారు టాటా వంటి మహనీయులు కూడా చదువు కోసం పిల్లలకు సహాయం చేస్తున్నారు ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు, గౌరవ ఉపాధ్యాయులకు గౌరవ హెడ్మాస్టర్ కి ధన్యవాదాలు తెలుపుతూ పేదల బస్తిని అభివృద్ధి పథంలో నడవటానికి మంచి విద్య బోధించాలని బేరి రామచంద్ర యాదవ్ అభ్యర్థించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్మీ సాయన్న ముదిరాజ్ ఆర్మీ సర్వీస్ మెన్ యూనివర్సిటీ ఉద్యోగి మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులుగా సందేశమిస్తూ తాను గోపి నగర్ లో 41 సంవత్సరాల నుంచి నివాసముంటున్నానని పేదలతోనే బ్రతకాలని ఆశిస్తూ ఈ స్కూల్ ఫౌండర్ గా కూడా నా మీద కూడా బాధ్యత ఉందని తెలియజేయడం జరిగింది ఈ సహాయం చేసినందుకు కృష్ణారావు కి మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ రామచంద్ర యాదవ్ లకు అభివందనాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లల ద్వారా పాటల సాంస్కృతిక కార్యక్రమాలు బాలికల డాన్సులు బాల బాలల పాటలు స్వతంత్ర భారత్ కి జై మహాత్మా గాంధీ కి జై సుభాష్ చంద్రబోస్ కి జై అని నినాదాలతో పతాక ఆవిష్కరణ కార్యక్రమం వందన సమర్పణ ద్వారా ముగిసింది,

# పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**ఆగిరిపల్లి, జనవరి 28 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో కే కే ఆర్ గౌతమ్ హ్యాపీ వ్యాలీ స్కూల్ చైర్మన్ కొసరాజు కోటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ని పురస్కరించుకొని ఆ పంచాయతీ పరిదిలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరాకుల ఊర్మిళ, మరియు గ్రామ పెద్దలు, వృద్ధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు దాతలు చేయుత



**హనుమాన్ జంక్షన్,జనవరి 28 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె నందు హెచ్ఎం నన్నేపాముల లూధర పాల్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థుల పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ప్రతిరోజు అదనపు తరగతుల నిర్వహణకు అల్పాహారం ఏర్పాటు చేయటం ద్వారా విద్యార్థులు నిరసించకుండా బాగా చదువు కలుగుతారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు యనమదల సుధాకర్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం పబ్లిక్ పరీక్షలు వరకు అందజేస్తానని, నేడు మొదటిరోజు అల్పాహారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దలు వడ్లమూడి వెంకటకృష్ణారావు చల్లగుళ్ల లోకేశ్వరరావు, నిమ్మకూరి రంగారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సోది మేళ్ల శ్యామ్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు, వెలమర్తి రవిబాబు, జే పద్మ,ఎన్ సువర్చలాదేవి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అబద్ధాల హామీలతో కాలం వెళ్లదీస్తున్న చంద్రబాబు

● ఫైర్ అయిన శొంఠి నాగరాజు



**పెడన,జనవరి 28 (వార్తాప్రభ) :** ప్రజలను గాలికి వదిలేసి అబద్ధాల హామీలతో చంద్రబాబు నాయుడు కాలం వెళ్ళదీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు అన్నారు. మంగళవారం నాడు ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరు చెప్పి ఎన్నికల్లో గెలిచిన కూటమి నాయకులు వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారని నాగరాజు ధ్వజమెత్తరు. ఈ ప్రభుత్వం హామీలను అమలు చేయదు అంటూ గతంలోనే వైయస్ షర్మిలారెడ్డి చెప్పిన విషయాన్ని నాగరాజు గుర్తు చేశారు. ఆమె చెప్పినట్టుగానే పాలన సాగుతుందన్నారు. నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ విచ్చల విడిగా జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా చూస్తూ ఊరుకుంటున్నారని ఎద్దేవా చేసారు. పెరిగిపోయిన ధరల వల్ల కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు.

# పీఎం సూర్య ఘర్ పథకంతో నూతన వెలుగులు-డిపివో లావణ్య కుమారి

● మైలవరంలో పీఎం సుర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పై అవగాహన ర్యాలీ





**మైలవరం,జనవరి 28 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా ఇకనుంచి నూతన వెలుగులు చూడవచ్చు అని మైలవరం మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి లావణ్య కుమారి పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అనురాధ ఆధ్వర్యంలో మంగళవారం మైలవరం పట్టణంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంపై చేపట్టిన అవగాహన ర్యాలీని పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ (డిప్యూటీ కలెక్టర్) యమ్. శ్రీనివాసు తో కలిసి లావణ్య కుమారి ప్రారంభించారు.మైలవరం పట్టణంలోని ప్రధాన రహదారులలో అవగాహన ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ సిస్టం లను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకునే సదవకాశం కలిగిందన్నారు. సోలార్ సిస్టం ద్వారా మనం వినియోగించే విద్యుత్ బిల్లుల భారం చాలావరకు తగ్గడంతో పాటు ప్రకృతి వనరులను కూడా ఆదా చేయవచ్చని వినియోగదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పీఎం సూర్య ఘర్ పథకం యొక్క ఉపయోగాలను తప్పకుండా తెలుసుకోవాలని.. ప్రతి ఇంటిపై సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఇప్పటికే గ్రామాలలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియా , ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సి డి పి వొ కె.పుష్పలత,గ్రామ సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి,ఎం ఈ వొ ఎల్. బాలు,ఏ పి వొ వెంకటేశ్వరరావు,వెలుగు ఏ పి ఎం ఎన్. శామ్యూల్,మైలవరం గ్రామ పంచాయతీ ఈవొ రఫీ,ఐసీడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ మైలవరం సెక్టార్ సూపర్వైజర్ గౌసియా బేగం,గ్రామ సచివాలయం సిబ్బంది,డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ పీడీగా విజయకుమారి




**కాకినాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** విజయనగరం జిల్లా సీడీపీవో పనిచేస్తూ పదోన్నతిపై కాకినాడ జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ పీడీగా నియమితులైన కే.విజయ కుమారి కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నేరాల కట్టడికి సమర్థవంతంగా పనిచేయాలి : జిల్లా ఎస్పీ.



**కాకినాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** జిల్లాలో నేరాల కట్టడికి పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచే యాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశించారు. జిల్లా నేర సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా పోలీ సు కార్యాలయంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఫిర్యాదులపై వేగంవం తంగా స్పందించాలన్నారు.ముఖ్య పోలీసు అధికారుల ఫోన్ నంబర్లు బహిరంగ ప్రదేశాల్లో, అన్ని విద్యా, వైద్య, ఇతర కార్యాలయముల వద్ద ప్రదర్శించాలన్నారు.అన్ని వ్యాపార, విద్యా, వైద్య, ప్రార్థన, బహిరంగ స్థలాల్లో విధిగా సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీసం 20 రోజులు డేటా నిల్వ ఉండేలా చూడాలన్నారు. కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మైనర్లు, మహిళల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.లాంగ్ పెండింగ్, గ్రేవ్, కేసులపై దృష్టి సారించాలన్నారు.రౌడీషీటర్లు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.దొంగతనం కేసులపై సబ్ డివిజన్ల వారీగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసులను చేధించాలన్నారు.దొంగతనం జరిగిన కేసులలో రికవరీ శాతం పెంచి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరి ంచారు. డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మరిన్ని చర్యలు చేపట్టాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసుస్టేషన్ల పరిధులలో రహదారి భద్రతా నియమాల బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులు , వేగ నియంత్రకాలు, జిగ్ జాగ్ సూచికలు,స్టాప్ బోర్డ్లు ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి చర్యలు తీసుకోలన్నారు. సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రస్తుతం హోల్డ్ అయినటువంటి డబ్బులను అర్హులైన బాధితులకు అందజేసే విధంగా సరియిన చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు,ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్.డి.పి.ఓ శ్రీహరి రాజు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు,డీసీఆర్బీ,ఐటీ కోర్, సిఐలు మరియు ఎస్సై లు హాజరయ్యారు.

# అన్న క్యాంటీన్ల పనితీరుపై అదనపు కమిషనర్ సమీక్ష



**కాకినాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో ఉన్న అన్న క్యాంటీన్ల పనితీరుపై కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ సమీక్షించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ ఎలా జరుగుతున్నదీ ఆరా తీశారు.సమయానికి భోజనం, అల్పాహారం అందిస్తున్నారా...?, లేదా? అని అడిగి తెలుసుకున్నారు. భోజనం చేయడానికి వచ్చే వారి కోసం కల్పించాల్సిన సౌకర్యాలపై పలు సూచలు చేశారు.

# సురక్షిత రహదారులతో భద్రమైన సమాజం

● రహదారి భద్రత మనందరి బాధ్యతగా ముందడుగు వేయాలి ● సమష్టి కృషితో రహదారి ప్రమాదాలను నివారిద్దాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** భద్రమైన సమాజానికి సురక్షిత రహదారులపై సురక్షిత డ్రైవింగ్ కీలకమని.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతకు బాధ్యతగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ (కేడీఎల్వోఏ) ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ భాగస్వామ్యంతో మంగళవారం నగరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బెంజ్ సర్కిల్ వద్ద రహదారి భద్రతా ర్యాలీని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ప్రారంభి ంచగా..కలెక్టరేట్ వద్ద ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. ఓ ఉద్యమ స్ఫూర్తితో రహదారి ప్రమాదాలు జరక్కుండా కృషిచేయాలన్నా రు. అమూల్యమైన మన జీవితాలు రహదారి ప్రమాదాల వల్ల చిన్నాభిన్నం కాకూడదని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తిం చాలన్నారు. ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధానంగా బ్లాక్స్పాట్లపై దృష్టిసా రించి తగిన చర్యలు తీసుకుంటున్నామని.. ఏవైనా లోపాలు ఉంటే యుద్ధప్రాతిపదికన సవరిస్తున్నట్లు వివరించారు. రవాణా, రహదారులు-భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు, రంబల్ స్టిక్టర్స్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. రహదారి భద్రత విషయంలో రవాణా, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖలు చూపుతున్న చొరవతో పాటు లారీ యజమానుల అసోసియేషన్ కూడా బాగా కృషిచేస్తు ండటం అభినందనీయమని.. ఇదే స్ఫూర్తిని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో కేడీఎల్వోఏ ప్రెసిడెంట్ నగుమోతు రాజా, జనరల్ సెక్రటరీ ఏవీవీ సత్యనారాయణ, డీటీసీ ఎ.మోహన్, ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వ రరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఎన్సీసీ క్యాడెట్లు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# ప్రతి ఇల్లు సూర్యఘర్ వెలుగుల హరివిల్లు కావాలి..

● విద్యుత్ చార్జీలు చెల్లింపుల భారం తగ్గించాలన్నదే లక్ష్యం.. ● పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.. ● ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.






**విజయవాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** ప్రజలకు విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంటిని సూర్యఘర్ వెలుగులతో నింపి హరివిల్లు చేసుకోవాలని, సోలార్ ప్యానెల్ కనెక్షన్‌ల కొరకు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశలు పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ లు పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ప్రారంభించి గురునానక్ కాలనీ వరకు ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గురునానక్ కాలనీలో సోలార్ ప్యానెల్‌ను అమర్చిన గృహాన్ని సందర్శించి లబ్దిదారుని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్దిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్‌ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. తద్వారా ఎంతో ఆర్థిక ప్రయోజనం పొందగలుగుతారన్నారు. లబ్దిదారులు రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల ప్రభుత్వ రాయితీతో ఇంటి కప్పుపై ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చున్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చునని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఇళ్ళకు సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్ర గామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 1లక్ష మందికి పైగా లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటివరకు సుమారు 800 మంది లబ్దిదారులు రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఇందులో 700 మందికి పైగా లబ్దిదారులు 10 శాతం భాగస్వామ్యాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బ్యాంకు నుండి రుణం పొందిన లబ్దిదారులు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రతి నెల సాదరణ విద్యుత్ బిల్లు చెల్లించడం ద్వారా ఆదా అయ్యే సొమ్మును బ్యాంక్ రుణం కింద చెల్లిస్తే రుణం తీరుతుందన్నారు. లబ్దిదారులు ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్దిదారులు సూర్యఘర్ పథకం కింద రుణం కొరకు ధరఖాస్తు చేసుకుంటే కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించామన్నారు. ఇప్పటివరకు దాదాపు 70 వేల మంది లబ్దిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రజలు సౌర శక్తి విద్యుత్‌ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహిత పర్యావరణ హిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. అనంతరం గురునానక్ నగర్‌లో సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చుకున్న మన్న నాగ భాస్కరాంబ గృహనికి వెళ్ళి ఇంటి పై కప్పుపై సోలార్ ప్యానెల్‌ను పరిశీలించి సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుత్ తయారి వినియోగం వివరాలను అడిగి తెలుసుకుని లబ్దిదారుని అభినందించారు. సూర్యఘర్ అవగాహన ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర, అదనపు కమీషనర్ డా. డి. చంద్రశేఖర్ పివోయుసిడి పి. వెంకటనారాయణ, జోనల్ కమీషనర్ ప్రభుదాస్, డీఆర్‌డీఏ పీడీ కె. శీనివాస్‌రావు, ట్రాన్స్ కో ఎస్‌ఇ ఎ. మురళిమోహన్ కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని వెంకటప్రసాద్ స్థానిక నాయకులు గద్దె క్రాంతి కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పేరుతో హింసకు పాల్పడితే ఖబడ్దార్ - డిఎస్పీ ధీరజ్ వినీల్

● గుడివాడ వీ.కే.ఆర్ వీ.యన్.బి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్, సైబర్ క్రైమ్ మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావంపై పోలీస్ శాఖ వారిచే అవగాహనా సదస్సు




**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి. అండ్ ఏ.జీ.కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మంగళవారం నాడు బీ.టెక్ మరియు ఎమ్.బి.ఏ విద్యార్ధులకు గుడివాడ పోలీసు శాఖ వారు ర్యాగింగ్, సైబర్ క్రైమ్ మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గుడివాడ సబ్ డివిజన్ డిఎస్పీ ధీరజ్ వినీల్.. విద్యార్ధులకు ర్యాగింగ్ యొక్క అనర్ధాలను గూర్చి వివరించారు. కళాశాలలో ర్యాగింగ్ పేరిట తోటి విద్యార్ధులను మానసికంగా లేక శారీరకంగా వేధించడం జరిగితే అట్టి విద్యార్ధులు భారతీయ శిక్షా స్మృతి ప్రకారం చట్టరీత్యా శిక్షకు లోనగుతారని తెలిపారు. ప్రతి విద్యార్ధి తమ బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అనైతికమైన ర్యాగింగ్ కు దూరంగా వుండాలని ఉద్భోదించారు. నేటి సమాజంలో సైబర్ క్రైమ్ ల బారిన పడకుండా విద్యార్ధులు, పెద్దలు వారి మొబైల్ ఫోన్ కి వొచ్చే కాల్స్ మరియు మెసేజెస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ ద్వారా చేసే నగదు లావాదేవీల విషయంలో అత్యంత శ్రద్ద వహించాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస రావు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలు కొనుగోలు చెయ్యడం మరియు వినియోగించడం చట్టరీత్యా నేరమన్నారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను ఆయన విద్యార్ధులకు వివరించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో ర్యాగింగ్ పూర్తిగా నిషిద్ధమని పేర్కొన్నారు. డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలోని యాంటీ-ర్యాగింగ్ కమిటీ ద్వారా విశ్వవిద్యాలయ నిభందనల మేరకు పోలీసు శాఖ వారితో అవగాహనా సదస్సులను, నో ర్యాగింగ్ బోర్డ్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు, డీన్స్, విభాగాధిపతులు, విద్యార్ధులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.దిలీప్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# రామకృష్ణ కృషి ఫలితమే లక్షలాది మందికి ఉపాధి -సిటికేబుల్ ఎండి నారాయణ ప్రసాద్..

● గుడివాడ సిటీ కేబుల్ కార్యాలయంలో ఘనంగా, సిటీ కేబుల్ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ 61వ జయంతి వేడుకలు..





**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** కేబుల్ వ్యవస్థకు అంకురార్పణ చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించిన మహనీయులు పొట్లూరి రామకృష్ణ అని గుడివాడ సిటీకేబుల్ ఎండి కొల్లి నారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని సిటీ కేబుల్ కార్యాలయంలో సిటీ కేబుల్ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ 61వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తొలుత పొట్లూరి రామకృష్ణ చిత్రపటానికి సిటీకేబుల్ ఎండి కొల్లి నారాయణ ప్రసాద్, ఏఎండి ఈడుపుగంటి అర్జునరావు, మరియు నందూరి సీతారామరాజు సిటీకేబుల్ ఉద్యోగులు సిబ్బంది పూల మాలలతో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నారాయణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు ఇన్ని ఛానళ్లు రావడానికి నాడు పొట్లూరి రామకృష్ణ కృషే కారణమని, దేశంలో ఎన్నో నెట్వర్క్లు ఉన్నా ఇప్పటికీ సిటీ కేబుల్ ప్రథమ స్థానంలో ఉందని గుర్తుచేశారు. కేబుల్ వ్యవస్థ ఉన్నన్నాళ్లు, కేబుల్ రంగా పితామహుడైన రామకృష్ణ జీవించే ఉంటారని నారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. రామకృష్ణ చూపిన బాటలోనే తామంతా పయనిస్తున్నామని.. ఈ క్రమంలో తమ సంస్థ ద్వారా అనేక మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని నారాయణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీకేబుల్ ఆపరేటర్లు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం ధరించాలి - జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, జనవరి 28 (వార్తాప్రభ) :** వాహనదారులు ప్రయాణ సమయంలో శిరస్త్రాణం (హెల్మెట్) తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ గరికిపాటి బిందు మాధవ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్పీ బిందు మాధవ్ హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించి స్వయంగా వాహనం నడిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లి గుడి, భానుగుడి జంక్షన్ నుండి జిల్లా కార్యాలయమునకు చేరుకుంది. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ సారధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్హెచ్ఎఐ సిబ్బంది, మహిళా రక్షక్, డాక్టర్లు, లారీ డ్రైవర్లు క్లీనర్లు, ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది వరకు ర్యాలీలో పాల్గొన్నారు..

# న్యాయ పోరాటానికి కేంద్రం ఇచ్చిన గౌరవమే పద్మశ్రీ..

● ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్ళూరి ప్రశాంత్..



**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ గారికి పద్మ శ్రీ పురస్కరిస్తున్న సందర్భంగా, గుడివాడ పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్ళూరి ప్రశాంత్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల్లో దళితుల మీద వివక్ష అంటారు.. కానీ అవార్డు ఇస్తే వచ్చిన వ్యక్తి మీద సాటి దళితులే విమర్శలు చేస్తున్నారు. దళితులకు పద్మశ్రీ లాంటి కేంద్ర పురస్కారాలు రావడం అత్యంత అరుదు.. అలాంటిది సాటి దళితుడికి పద్మశ్రీ వచ్చినందుకు మిగిలిన దళిత కులాలు సంతోషించాల్సిన విషయం.. మందకృష్ణ మాదిగ ని కేవలం వర్గీకరణ పోరాట నాయకుడు మాత్రమే, కాదు వృద్ధులు, వికలాంగుల పెన్షన్ల కోసం పోరాటం చేసిన వ్యక్తిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, దళితుల మీద వివక్ష చూపిన వారిని ఎదిరించిన నాయకుడిగా, పిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ల కోసం పోరాడిన నాయకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉంది.. గుండె వ్యాధుల పిల్లల కోసం మందకృష్ణ చేసిన పోరాటం వల్లనే ఆరోగ్యశ్రీ అనే ఆలోచన వచ్చింది అని ఆనాడు రాజశేఖర్ రెడ్డే అంగీకరించారనీ అన్నారు. కాబట్టి వర్గీకరణ వ్యతిరేకులు కూడా ఆయన పోరాటాల ద్వారా పద్మశ్రీ అవార్డు పొందిన దళిత నాయకుడు 'మందకృష్ణ'ని అభినందించాలని ప్రశాంత్ కోరుకుంటున్నారు.

# హెల్మెట్ తో డ్రైవ్ చెయ్యండి- సురక్షితంగా ఇంటికి వెళ్ళండి

● బైక్ ర్యాలీని ప్రారంభించిన డిటిసి ఏ మోహన్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు




**విజయవాడ, జనవరి 28 (వార్తాప్రభ) :** జిల్లాలో రోజు రోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాయని, ప్రమాదాలు తగ్గించే దిశగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీటీసీ ఎ. మోహన్, డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా పోలీసు శాఖల ఆధ్వర్యంలో మంగళవారంనాడు బైక్ ర్యాలీ ని



డీటీసీ ఎ. మోహన్, డీసీపీ కృష్ణమూర్తి నాయుడు ప్రారంభించారు. బందర్ రోడ్ లోని డిటిసి కార్యాలయం నుండి మొదలై పోలీస్ కంట్రోల్ రూమ్ మీదగా బెంజ్ సర్కిల్ మరల డిటిసి కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి మోహన్ మాట్లాడుతూ ప్రజలలో హెల్మెట్ పై పూర్తి అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పోలీసు, రవాణాశాఖ అధికారులతో సంయుక్తంగా బైక్ ర్యాలీ ని నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన జరుగుతున్నాయని, జాగ్రత్తలు తీసుకోకపోవడమే అందుకు కారణమని ఆయన అన్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపడం సు-రక్షితం కాదని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను పెంచి ప్రాణనష్టం కలిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపొద్దని డీటీసీ చెప్పారు. డీసీపీ కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ కార్లు ద్విచక్ర వాహనాలు నడిపే వాహన చోదకులు సీటు బెల్టు హెల్మెట్ ధరించే వాహనాలు నడపాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా పోలీసు రవాణా శాఖ సంయుక్తంగా బైక్ ర్యాలీని నిర్వహించామన్నారు. హెల్మెట్ వాడకంపై పూర్తి అవగాహన కలిగి బాధ్యత ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించని కారణంగా నిండు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని హెల్మెట్ ధరించిన వారిపై కేసుకు జరిమానాలు విధించడం జరుగుతాయని ఆయన అన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఆర్టీఓ అధికారులు నిర్వహించిన బైక్ హెల్మెట్ ర్యాలీ లో ఏడిసిపి(ట్రాఫిక్) ఏ.వి.ఎల్ ప్రసన్నకుమార్, ఇంచార్జ ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వాహన తనిఖీ అధికారులు కె. శివరాం గౌడ్, ఉదయ్ శివప్రసాద్, జీవి ఎస్ ఎన్ మూర్తి, రవాణా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**IN THE COURT OF II ADDL, CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA**

IP No : 31 of 2024

Between :

**Sali Ramesh Babu** ---Petitioner

And

**P. Baburao & Others** ---Respondents

6. Neo Growth, Surya Enclave, Eluru Road, Sri Rama Chandra Nagar, Vijayawada - 520004

8. Stash fin / Akara Finance, 1st Floor, Khasra No.337, CRC-2, Mehrauli - Gurgaon Road, Sultanpur, New Delhi - 110 030

---Respondents 6&8

పై Petition నందు Respondents 6 & 8 అయిన Neo Growth మరియు Stash fin / Akara Finance వారు యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు ది. 21-02-2025నకు వాయిదా యిచ్చినారు. కావున రెస్పాడెంట్స్ అయిన మీరు ది. 21-02-2025 తేది ఉదయం గం॥10.30ని॥లకు కల్లా స్వయంగా గాని, వకీలు ద్వారా గాని సంబంధిత దస్తావేజులతో హాజరై మీ వాదన వినిపించగలరు లేనిచో మీకు పరోక్షంగా తీర్పుయివ్వగలరు.

**శ్రీ కోర్టు వారి అనుమతితో..**

**వాయిదా తేది : 21-02-2025**

**P.V.S. SATYANARAYANA**
B.Sc., M.Ed., B.L
Advocate
# 40-15/1-19/2, Flat No : 1A3, Rajasree Residency Sindhu Bhavan Road, Brundavan colony. Vijayawada - 520 010

**విజయవాడ**
**28-01-2025**

# గుడివాడలో వికలాంగుల పెన్షన్లు రివెరిఫికేషన్



**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం వికలాంగుల పెన్షన్లను రీవెరిఫికేషన్ చేశారు. నేత్రలోపంతో పెన్షన్లు పొందుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా వైకల్యం లేకుండా పెన్షన్లు పొందుతున్నారన్న ఆరోపణలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో ఇప్పటివరకు పెన్షన్లు పొందుతూ పరీక్షల్లో వైకల్యం లేదని తేలితే ప్రభుత్వం పెన్షన్లు రద్దు చేసే అవకాశం ఉంది.

# 31న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం హుండీల లెక్కింపు..



**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** గుడివాడ - మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము లో ఈనెల 31 వ తారీకు శుక్రవారం ఉదయం 11 గంటలకు హుండీ లు లెక్కించబడునని ఆలయ కార్యనిర్వాహణ ధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ మరియు ధర్మకర్తల సమక్షంలో అలాగే దేవాదాయ శాఖ అధికారులు మరియు భక్తుల సమక్షంలో హుండీలు లెక్కించబడునని తెలియజేశారు. కావున ఆసక్తిగల భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనాలనీ సదరు ప్రకటనలో వాసు కోరారు.

# గుడివాడ రంగస్థల వైభవానికి దర్పణం పామర్తి




**గుడివాడ,జనవరి 28 (వార్తాప్రభ) :** గుడివాడ రంగస్థల వైభవానికి దర్పణం ప్రభాకర నాట్యమండలి వ్యవస్థాపకులు కీ॥శే॥ పామర్తి సుబ్బారావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పామర్తి సుబ్బారావు 21వ వర్ధంతి సందర్భంగా స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరం ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి రంగనాథ్, సీనియర్ కళాకారులు, విశ్రాంత తంతి ఉద్యోగి నూలి సాంబశివరావు తదితరులు పామర్తి విగ్రహానికి అంజలి ఘటించారు. తమ పరిశోధన ద్వారా డాక్టరేట్ అందుకున్న పట్టణానికి చెందిన ఇద్దరు చదువుల సరస్వతులు డా. పామర్తి లీలావతి, సుశీల్ ప్రత్యూషలు ఝూన్సీ ప్రైడ్ అచీవర్ అవార్డులతో సత్కరించారు. వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీగా బాధ్యతాయుతమైన సేవలు అందిస్తూ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న ఎం. మౌనిక, హోమియోపరంగా రెండు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న యర్నాదుల సోమేశ్వరరావు, సురేష్ ను ఝూన్సీ సేవాపురస్కారాలు 2025 ను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ నెరుసు చింతయ్య, డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు, కొమ్ము వెంకటేశ్వర్లు, స్పందన సమన్వయకర్త డా. కెవిఎన్ బి శర్మ, రచయిత మన్నే శ్రీనివాసరావు, కళాకారులు పి.సుబ్బారావు, జన్ను శ్రీనివాస్, పి.వి సత్యనారాయణ, సుకమంచి మల్లిక్, కటకం వెంకటేశ్వరరావు, యలమర్తి కోటేశ్వరరావు, ఎమ్మెస్వీ సత్యనారాయణబాబు, లోయ రాధాకృష్ణ, కె.కుమార్, రాంబాబు, చింతలూరి సత్యనారాయణ, జి.ప్రభాకర్, వంగపండు బ్రహ్మాజీ, జనతా ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ అన్నారావు, ఎఎన్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బివిఎస్ పద్మజ, జన్ను బాబూరావు, పెడన మున్సిపల్ మేనేజర్ మట్టా రాజా, వంగా శ్రీనివాస్, మట్టా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# 'రాపిడో పడిపోయా ప్రేమలో...'



**మైలవరం,జనవరి 28 (వార్తాప్రభ) :** 'మనసు చూసిన దొంగ చూపులు దాచలేను...కనులు దాచిన అందాన్ని అరచేతిలో చెరిపేయలేను.సరదాగా సైగలు..పెదాలపై నవ్వులు మోయలేను...కలిసే రోజు కోసం.. ఎదురపడి ఎదురుచూపుల కోసం.. ఒకటే ఆలోచనలు...ఒకటే మంతనాలు...' అంటూ సరదాగా సాగే ప్రేమ ప్రయాణాల సాగరమే 'రాపిడో పడిపోయా ప్రేమలో...' సినిమా కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం దువ్వాడ రాము సారధ్యంలో మద్దాల అప్పన్న నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. జబర్దస్త్ టీంలోని రైజింగ్‌రాజు, గడ్డం మురళి, గుండు మురళి, త్రినాథ్, డాక్టర్ కుమార్‌నాయక్ తదితరులు నటిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188